REGD. NO. A. 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 6-5-60

# మంత్రిపదవికి ఏ. సి. రాజీనామా ఇవ్వవలెనా?

# పార్లమెంటరీబోర్డు ఎన్నికలో సుబ్బారెడ్డిగారిపోటీ క్రమశిక్షణకు ఎట్లా విరుద్ధమౌతుంది?

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 19

3 తేది జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారి ప్రతిపాదనకు వ్యతిరేకంగా శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు పోటీ చేయడంతో, ఆంధ్ర రాజకీయాలలో పెద్ద సంచలనం కలిగింది. నూత్నమంత్రి వర్గంలో అంతర్గతంగా వుంటున్న విభేదాలు ఒక్కసారి బయటబడినవి.

సంజీవయ్యగారు పార్లమెంటరీబోర్డుకు తొమ్మిది పేర్లను సూచించారు. వారినే ఎన్నుకోవలసిందిగా ఆదేశించారు. అల్లూరు సత్యనారాయణరాజు – నరోత్తమరెడ్డి ప్రభృతులంతా ముఖ్యమంత్రి సూచనను బలపరచారు. ముఖ్యమంత్రి సూచించిన పేర్లు గాక మరికొందరి పేర్లు ప్రతిపాదింపబడినవి. అందులో పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి పేరొకటి. ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీ కామేశ్వరరావు, శ్రీ యం. ఆర్. అప్పారావుగారలు పోటీ నుండి విరమించుకున్నారు గాని, సుబ్బారెడ్డిగారుమాత్రం వుపసంహరించుకోలేదు. సుబ్బారెడ్డిగారి వుపసంహరణకు అవకాశం కల్గించుటకుగా సమావేశం అర్ధగంటసేపు వాయిదా వేయబడిందికూడా. కాని చివరకు పోటీ తప్పలేదు. హాజరైన 236 మంది రాష్ట్రకాంగ్రెస్ సభ్యులలో 98 మంది మాత్రమే సుబ్బారెడ్డిగారికి ఓటు చేశారు. సుబ్బారెడ్డిగారు ఓడిపోయారు. సంజీవయ్యగారు ప్రతిపాదించిన తొమ్మిదిమంది ఎన్నికైనారు. ఏ సభ్యుడైనా ఎన్నికగుటకు హాజరైన సభ్యులలో మూడవవంతు ఓట్లు రావలసి వుంటుంది. అంటే మరొక 60 ఓట్లు వచ్చివుంటే సుబ్బారెడ్డిగారు ఎన్నికైయుండేవారన్నమాట.

సుబ్బారెడ్డిగారు తన బలాన్ని అంచనా వేసుకోనకుండా, పోటీవల్ల రాగల పరిణామాలనుగూర్చి ఆలోచించకుండా, యింత తొందరపాటు, పట్టుదల ఎందుకు ప్రదర్శించారో వూహాతీతం. సుబ్బారెడ్డిగారి రాజకీయ జీవితంలో – 1952 ఎన్నికలో తప్ప–పరాజయం లేదు.

సుబ్బారెడ్డిగారికి పార్లమెంటరీ బోర్డులో



వుండాలనే అభిప్రాయముండినదని, యీ విషయంలో ముఖ్యమంత్రిగాని, సత్యనారాయణరాజుగాని వీరితో సంప్రతించలేదని, వీరినిపూర్తిగా విస్మరించారని, ఆ కారణంతో సుబ్బారెడ్డిగారు యింత పట్టుదలగా పోటీ

—తరువాత 7-వ పేజీలో

## హైదరాబాదు లేఖ

# రాజధానిలో సాంస్కృతిక కార్యకలాపాలు

—o—

## మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రద్ధాసక్తులు

"నేను ఆర్థికమంత్రిగా వున్నంతవరకు సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రభుత్వసహాయం మందకపోవడం అనేది జరగదు." అని కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘంవారి ద్వితీయ సంగీత నాటకోత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు. గత రెండు సంవత్సరాలలో ఈయన తీసుకున్న చర్యలు ఇకముందు చేయబోయే పనుల దృష్ట్యా ఇందులో అతిశయోక్తి ఏమీ లేదని విశ్వసించవచ్చు.

రాష్ట్రంలోని కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి అన్ని హంగులుకల రంగస్థలంలేదని చాలాకాలంగా భావిస్తున్నారు. ఈలోటును తీర్చడానికి "రవీంద్ర భారతి" పేర అన్ని సౌకర్యాలు కలిగిన థియేటరును రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వంచేత నిర్ణయం చేయించడంలోను, 30 లక్షల వ్యయంలో ఫతే మైదానులో స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవడంలోను ప్రధాన బాధ్యత బ్రహ్మానందరెడ్డిగారిదేనని వేరేచెప్పనక్కరలేదు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిలుకు ఈయన అధ్యక్షుడు కావడంకూడా ఈ పనులన్నింటికీ దోహదం చేస్తున్నది.

హైదరాబాదు ఒకప్పుడు గుర్రాలపందెంకానికి అంతర్జాతీయఖ్యాతిపొందింది. ఇప్పుడు మేలుజాతి గుర్రాలన్నీ దాదాపు నశించాయని చెప్పవచ్చును. ఇలాంటిదశలో హైదరాబాదు హార్స్ క్లబ్ ను వుద్ధరించడానికి బ్రహ్మానందరెడ్డిగారు పూనుకుంటున్నారు. మాతముల పేట (హైదరాబాదుకుదూరప్రాంతంలో ఒకభాగం) వద్ద నిజాం నవాబులకుచెందిన గుర్రపుశాలను, దానికిచెందిన విశాలమైన భూమిని ఈ క్లబ్ చేత కొనిపించి, అక్కడ ఒక పెద్ద, మద్రాసు రేస్‌కోర్సును తలదన్నేటటువంటి రేస్ కోర్సును నిర్మించడానికి జరుగుతున్న కృషికి ఈయన సహాయం చాలా వుందని చెప్పాలి. ఈ కార్యక్రమంకోసం రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరలక్షలు క్లబ్ కు అప్పుగా యిస్తుందని తెలుస్తున్నది. రెండు సంవత్సరాలలో క్రొత్తక్లబ్ అవతరించవచ్చు.

రాజధానీ నగరంలో ప్రతిరోజూ సినిమా దానికి సర్దాగా కాలంగడపడానికి అవకాశం కల్పించాలనే అభిప్రాయం బ్రహ్మానందరెడ్డిగారికి చాలా వున్నట్టు తెలుస్తున్నది. "రవీంద్ర భారతి" కేవలం నృత్యాలు నాటకాలు ప్రదర్శించడానికి రంగస్థలంగానే కాక వీటికి సంబంధించిన సంస్థలన్నింటికీ కార్యాలయాలనుకూడా ఈభవనంలోనే ఉంచాలనీ, ప్రతిరోజూ ఏదోఒక కార్యక్రమం ఇక్కడ ప్రదర్శన జరిగేట్టు చూడవలసిన బాధ్యత కళాకారులపైన ఉందనీ అయన అన్నారు.

"రవీంద్ర భారతి" భవనంకోసం ప్రభుత్వం ఆమోదించిన డిజైనుపై నగరంలోని కళాకారుల్లోను విమర్శకుల్లోను అసంతృప్తి తీవ్రంగా కలిగింది. ఇలాంటి డిజైనులకోసం జరిగిన అఖిలభారత పోటీలో ఈ డిజైను ప్రథమ బహుమతి పొందింది. కాని డిజైను చిత్రాన్నిమాత్రే అది అందంగానే, న్యాయాన్ని ఉండవలసిన భవనంగా కనబడింది కాని భారతీయ నగరంలో వుండతగినట్టుగా లేదు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రికూడా గుర్తించారు. కాబోలు సంగీత

—తరువాత 6 వ పేజీలో

కొమ్మెన సుబ్రహ్మణ్యం & సన్స్

యినుము - హార్డువేరు & రంగులు వ్యాపారం

సంతపేట—నెల్లూరు

మా వద్ద యిండ్లు కట్టుటకు సంబంధించిన అన్ని రకములైన ఇనుము - హార్డువేరు - రంగులు సరసమైన ధరలకు దొరకును.

— స్పెషలిస్టు —

క్రొత్త రకములైన నికిలు ఆల్ డ్రాపు - ప్లాస్టిక్ హేండిల్సు - మరియు స్పెషల్ అలిఘర్ తాళములు

స్టాకిస్టు:- Corbon Dry Colour Works - Bombay వీరి వార్నీషు రంగులు - ఎనామిల్ రంగులతో సమానమైన మన్నికగలవి.

జమీన్‌రైతు

శ్రీ శార్వరి, వైశాఖ శుద్ధ దశమి
6–5–1960 - శుక్రవారం

# భూ పరిమితులు

ఆంధ్ర భూపరిమితుల స్వరూపం ఎట్టకేలకు నిర్ణయమైంది.

స్వర్గీయ శ్రీ వెంకట్రావు నిర్ణయించిన పరిమితి గాకుండ, రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఆశించినట్లు కాకుండా, వరోక విధంగా నిర్ణయమైంది. కదకు ప్రణాళికా సంఘంవారి ఆదేశానుసారం రూ 3600 లు ఆదాయం వచ్చే భూమిని గరిష్ట పరిమితిగా ఆంధ్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

విశాలమైన ప్రాతిపదిక మీద సలహాయివ్వడం తప్ప, పరిమితి నిర్ణయ బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు వదలిపెట్టబడిందని ప్రణాళికా సంఘము, కేంద్రప్రభుత్వమూ కూడా పలుసార్లు ప్రకటించినవి. కాని ఆచరణ కొచ్చేసరికి, ప్రణాళికా సంఘ సలహా అనుల్లంఘనీయమని ఆంధ్రరాష్ట్రం విషయంలో రుజువైంది.

గరిష్ట పరిమితి రూ 3600 లు ఆదాయం వచ్చే భూమిగా నిర్ణయించడంలో కేవలం ప్రణాళికా సంఘానిదే బాధ్యత ని చెప్ప లేము. దానికి మంత్రివర్గంలోని కొందరు సభ్యులుకూడా కారణమని చెప్పక తప్పదు.

భూమికి గరిష్టపరిమితి నిర్ణయించడం అనుచితమని చెప్పము గాని, సంఘంలో యితర అన్ని వర్గాలతో పాటు, రైతువర్గమూ సుఖంగా, గౌరవప్రదంగా జీవించుటకు అవకాశాన్ని కల్గించడం ధర్మం. లేకుంటే, లక్షలు సులభంగా గడించే వారి జోలికి పోకుండా; కష్టపడి పరిమితాదాయాన్ని పొందే రైతువర్గాన్ని మాత్రం సోషలిజం కొరకై బలి చేయడం సమర్ధనీయం కాదు. ఇది సాంఘిక న్యాయం గాకుంటే, పాలకవర్గ పాక్షిక విధానాలకు ప్రత్యక్ష తార్కాణంగా వుండగలదు.

పరిమితి రూ. 3600 లు పెంచినా, మిగల బోయే భూమి చెప్పుకోతగినంతగా వుండదు. అసలు పరిమితి పరిధిలోకి వచ్చే పెద్దరైతులను వ్రేళ్ళ మీద లెక్కించవచ్చు. కాని మానసికంగా రైతువర్గంలో పెద్దకలవరాన్ని, ప్రభుత్వంపట్ల తీవ్ర వ్యతిరేకతను, ప్రయోజన శూన్యమైన యీ శాసనం కల్గించ గలదు.

రైతువర్గం వ్యతిరేకమైనా, భూములు లేని పేదల అభిమానాన్ని యీ చట్టంవల్ల కాంగ్రెస్ ప్రభుత్వం పొందే అవకాశమైనా వుంటే సంతోషించవచ్చు. పంచటానికి సెంటుభూమి మిగలని పరిస్థితుల్లో ఆ వర్గం పూర్వంకంటే ఎక్కువ వ్యతిరేకమవుతుందే గాని, ఏమాత్రం సుముఖం కాదు.

అధికాహారోత్పత్తికి యిది దోహదకరమౌతుందా అంటే, అదీలేదు. వ్యవసాయ రంగంలోని యీ అస్థిమితమైన, నిరాశాజనకమైన, రైతు వ్యతిరేకమైన పరిణామాలు కలిగించే వుత్పత్తిని క్షీణింపజేస్తవి. ఆహార ధాన్యాల కొరకు పరపంచలు ప్రాకేదుస్థితి తొలగిన కేదు ప్రభుత్వానికి యీ ఒక్క కారణమైనా ఆలోచనకు రాకపోవడం శోచనీయం.

శ్రీ నెహ్రూ సోషలిజం, గాంధీజీ సత్యాహింసలు చెప్పుకుంటున్నట్లు, సిద్ధాంతాల ప్రభావానికి అతీతమైనది కాదని యీ భూపరిమితుల శాసనానికి సంబంధించినవారి మార్గపు కట్టుదల రుజువు చేస్తుంది. లేకుంటే భూములు లేని పేదలకు వుపకరించని, వుత్పత్తిని క్షీణింపజేసే యీ శాసనాన్ని యిప్పుడు తలపెట్టి వుండరు. అధికాహారోత్పత్తికి రైతులను చేయుతగినంత సహాయం జేసి, ఆహార విషయంలో దేశం స్వయంపోషక స్థితికి వచ్చినప్పుడు, యిలాంటి సాంఘిక న్యాయానికి పూనుకొనివుంటే, నెహ్రూ సోషలిజం ఎంతో వాస్తవికతతో, అనుభవపూర్వకమైనదిగా వుండేది. అలాకాక సిద్ధాంతానికి ప్రాధాన్యమివ్వదలచివుంటే, భూస్వాములు తమ భూములు పరాధీనంజేసి, చట్టానికి దొరకకుండా తప్పించుకోనకముందే, యీ శాసనాన్ని చేసివుంటే ఎంతో అభినందించదగివుండేది. చిత్తశుద్ధిలేని శాసనంద్వారా, శాసన ప్రయోజనాన్ని పొందలేకపోగా, వ్యవసాయ రంగాన్ని కల్లోలపరచి, రైతు వర్గాన్ని కలవరపరచి, వుత్పత్తిని అడుగంట జేసే ప్రభుత్వ విధానానికి విచారం కలుగుతున్నది.

ఈ చర్చలన్నింటికీ యిది తరుణం కాదు. ఆ పరిస్థితి దాటిపోయింది. ఇప్పుడు కోరతగిందంతా — రైతులుకూడా తమ బిడ్డలకు వున్నతవిద్య చెప్పించుకొనుటకు, జీవనం గౌరవంగా, సుఖంగా, స్వేచ్ఛగా జీవించుటకు, అవసరమైన ఆదాయాన్ని పొందే అవకాశముండునట్లు భూగరిష్ట పరిమితి నిర్ణయించవలసిందిగా కోరదగివుంటుంది. ప్రజలకు, ప్రత్యక్షంగా బాధ్యతవహించే శాసనసభ్యులు యిందుమాత్రమైనా రైతువర్గానికి సహాయపడవలెను. ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ, యీ పరిమితిని పునః పరిశీలనజేసి, న్యాయంగా నిర్ణయించవలెనని కోరుతున్నాము.

—

# వార్తలు-వ్యాఖ్యలు

## వింత ధోరణి

ఇండియామీద చైనా దురాక్రమణ జేసిందని శ్రీ నెహ్రూ అన్నందుకు చైనా ప్రధానికి ఆగ్రహం కలగడం ఆశ్చర్యకరంగావుంది. తాను భారతదేశంలోవుండగా ఆమాట అనకుండా, తాను భారతరాజధాని నుండి వెళ్లిపోయిన తర్వాత ఆమాట అన్నారని, ఖాట్మండులో చౌఎన్‌లై ఆక్షేపణ వెళ్ళబుచ్చుచున్నారు. నెహ్రూవాడిన 'దురాక్రమణ' పదం అమిత్ర ధోరణిగా చైనా ప్రధాని భావించడం విచిత్రంగావుంది. భారత ప్రధాని పార్లమెంటులో మాట్లాడుతూ, చౌఎన్‌లైతో తన సంప్రదింపుల వ్యవహారమంతా ఆక్రమిత ప్రాంతానికి సంబంధించినదేననీ; ఈ భూభాగాన్ని చైనా ఆక్రమించుకున్నదన్నదే మొదటనుంచి మన వాదమనీ; ఆక్రమణ దోషపూరితమని వాదించామనీ; ఆ భూభాగంనుంచి చైనా తొలగాలని చెప్పామని శ్రీ నెహ్రూ అన్నారు. అసలు సరిహద్దులగురించి చైనాతో తగాదా వచ్చినప్పటినుండి శ్రీ నెహ్రూ చెప్పుతున్న మాటకూడ అదే. అలాంటప్పుడు తమ సంప్రతింపుల సమయంలో నెహ్రూ యీ దురాక్రమణ విషయాన్ని చైనా ప్రధానికి చెప్పలేదనడాన్ని ఎవ్వరూ విశ్వసించరు. యిదార్థాన్ని శ్రీ నెహ్రూ చెప్పినందుకు చౌఎన్‌లై ఆగ్రహపడడం శోచనీయమైన విషయం.

శ్రీ నెహ్రూ వైఖరిని అమిత్రధోరణిగా చైనా ప్రధాని వర్ణించడంలో, ఈ ప్రకటనలో అర్థంలేదు. చైనాప్రధాని వింతధోరణి చేస్తూ యిప్పట్లో భారత—చైనా సరిహద్దులతగాదా పరిష్కారమయ్యేట్లు కనుపించదు. భేదాభిప్రాయాల వైశాల్యాన్ని తమకు అనుకూలంగా ప్రచారం చేసుకోవాలని చౌఎన్‌లై ప్రయత్నించి, అది సాగిరాకపోగా, బహుశా ఆగ్రహపడివుంటాడని మనం భావించవలసివుంటుంది. ఏమైనా చైనాప్రధాని ధోరణిమాత్రం విచారాన్ని కల్గిస్తున్నది. దీనివల్ల అసలుసమస్య ఏమాత్రం పరిష్కారం కాదు.

## నాగపూర్ అల్లరులు

గుజరాత్, మహారాష్ట్రము లేర్పడి ఆనందోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో విదర్భ ప్రత్యేకంగా ఏర్పడాలన్న ఆందోళన పేరుతో అల్లరులకు, అరాజకత్వానికి దిగజారడం విచారకరమైన విషయం. విదర్భ ఆందోళనను ఆసరాగా తీసుకొని, ధాన్యాగారాలను దోచడం, స్టేషన్లకు నిప్పంటించడం, బస్సులను తగులబెట్టడం, రాళ్లురువ్వడం, తత్కారణంగా పోలీసు లాఠీచార్జీలు, అరెస్టులు, కాల్పులు జరపడం—నాగపూర్ ప్రాంతంలో కల్లోల పరిస్థితి ఏర్పడింది. భాషాప్రయుక్త ప్రాతిపదికమీదనే మహారాష్ట్ర ఏర్పడింది. మహారాష్ట్రంలో విదర్భ ఒక భాగం. ఆంధ్ర ప్రదేశ్‌లో సర్కారుప్రాంతం, రాయలసీమ, తెలంగాణాలున్నట్లే, మహారాష్ట్రలోకూడ విదర్భ ప్రాంతం, మరాట్వాడా, తదితర మహారాష్ట్రం అని మూడు రీతులుగావున్నవి. భాషాప్రయుక్త రాష్ట్రాలేర్పడిన పిమ్మటకూడ యింకా ప్రాంతీయతత్వం ప్రబలడం విచారకరం. విదర్భ ఆందోళనను ప్రధాని శ్రీ నెహ్రూ, ముఖ్యమంత్రి చావన్ ఖండించారు. విదర్భ ప్రాంతంలోని అసంతృప్తిని తొలగించవలసిన అవసరాన్ని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించివున్నారు. శ్రీ చావన్‌కూడ యీ ప్రాంత ప్రతినిధులుగా అయిదుగురు మంత్రులను, నలుగురు ఉపమంత్రులను తీసుకున్నారు. నాగపూర్ ప్రత్యేకతను గుర్తించుతూ, విదర్భ అభివృద్ధికి రక్షణలుకూడ కల్పించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. అలాంటప్పుడు విదర్భవాదులు ప్రత్యేక రాష్ట్ర ఆందోళనను సాగించడం సమంజసం కాదు. ఒక కేళ జరుపదలచుకొన్నప్పటికీ శాంతియుత పద్ధతులవలంబించడం సబబు. తమకు కావలసిన హామీలను ప్రత్యేక సా[...]

[...]ధ్యాలను సాధించుకొనుటకు విదర్భ నాయకులు పూనుకొని యీ ఆందోళనను విరమింపచేయడం మహారాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా అవసరం. చావన్ మంత్రివర్గంకూడ విదర్భవాదుల అనుమానాలను తీర్చడం అత్యవసరం.

## అధికార భాష

భారతప్రభుత్వ అధికారభాష విషయమై రాష్ట్రపతి ఆజ్ఞాపత్రం వెలువడుటతో, రాజభాషగురించి ప్రభుత్వవిధానం వెల్లడైనది. అందరి సలహాలను, సూచనలను పరిశీలించిన తర్వాతనే రాష్ట్రపతి యీ వుత్తర్వును ప్రకటించారు. 1965 నాటికి హిందీ అధికారభాష గావాలన్న రాజభాషాసంఘం చేసిన సిఫార్సు ఆమోదించబడింది. హిందీ అధికారభాషగా వున్నప్పటికీ, హిందీ కి తెందని ఇతరభాషా ప్రాంతాలవారు కోరినంతకాలం, ఇంగ్లీసుకూడా సహరాజభాషగా వుంటుందనికూడ రాష్ట్రపతి ఉత్తరువు స్పష్టంచేయడం ముదావహమైన విషయం. హఠాత్తుగా హిందీని అధికారభాషచేసి వుంటే దేశంలో కొంతభాగంలో ఆందోళన చెలరేగివుండేది. ఇంగ్లీషును సహభాష చేయడంవల్ల, అలాంటిదానికి అవకాశంలేకుండా పోయింది. భారతదేశం విభిన్నభాషలు, భిన్నసంస్కృతులుగలది కాబట్టి ఒకేభాషను అధికారభాష చేయడంలో చిక్కులున్నవి. అందువల్ల క్రమక్రమంగా హిందీని ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని రూపొందించి అమలుజరపడం అవసరం. భారతదేశంలోని విభిన్నభాషలను సన్నిహితపరచాలని రాష్ట్రపతి తన ఉత్తరువులో కోరారు. కావున పారిభాషిక పదాలను, సాంకేతిక పదాలను ఇతరభాష లన్నిటికీ సన్నిహితంగా వుండేట్లుచూడాలి. ఇక వుద్యోగాలకు జరిగే పరీక్షలలో, శిక్షణ తరగతులలో, హిందీతోపాటు ఆధునిక భారత భాషనుకూడ విధిగా ప్రవేశపెట్టాలన్న సూచనకూడ హర్షించతగినదే. అయితే దీనికి తగినవ్యవధి యివ్వడం అవసరం. ఏమైనప్పటికీ, రాజభాషవిషయంలో రాష్ట్రపతి వుత్తరువు వాస్తవ పరిస్థితులకు అనుగుణ్యంగా వుంది. కావున అధికారభాష విషయమై ఆందోళన పడవలసినదేమీ లేదు.

## ఆడిటర్ జనరల్

ఇండియా ఆడిటర్ జనరల్ శ్రీ చాందా వివాదగ్రస్తమైన వ్యక్తి అయ్యారు. రాజకీయాలలో చిక్కుకున్నారు. కొంతకాలంగా ఆడిటర్ జనరల్ చాందాకు, కేంద్ర మంత్రి వర్గానికి పడినట్లులేదు. కాని యిటీవల ఇండియా రక్షణశాఖమీద ఆడిటర్ జనరల్ చేసిన విమర్శతో యిది బైలుపడింది. ఆడిటర్ జనరల్ విమర్శ పక్షపాతంతో

—కొరవ 7 వ పేజీలో

కింగ్‌కాంగ్ దండయాత్ర

కలియుగ బకాసురుడు, (19 మణుగుల, 2 వీసెల బరువు)
నరరూప పర్వతము కింగ్‌కాంగ్
**** నెల్లూరు వై. యం. సి. ఎ. గ్రౌండ్సులో ****
8–5–60 ఆదివారం సా॥ 6-40 గంటలకు
విరవిహారం చేస్తాడు.

— ప్రోగ్రామ్ —

కింగ్‌కాంగ్ (ఛాంపియన్ ఆఫ్ ది వరల్డ్) * రణధవే (ధారాసింగ్ సోదరుడు)
వాడీఅయూబ్ (ఛాంపియన్ ఆఫ్ అరేబియా) * సౌదాగర్‌సింగ్ (ఛాంపియన్ ఆఫ్ పంజాబ్)
మహ్మద్‌అజాన్ (ఆఫ్ కెంకా) * మెహర్‌దీన్ (స్టార్ ఆఫ్ ఇస్లామ్)

# జయ్ మహారాష్ట్ర! జయ్ గుజరాత్!!

★ శ్రీ భైరవరసు హనుమంతరావు ★

మన దేశములోని పదునాలుగు రాష్ట్రాలు 15 అయినవి, ఈ మాసారంభమున.

ఈ శతాబ్ది ఆరంభమున, అప్పటి బ్రిటిషు ప్రభుత్వమువారు వంగరాజ్యములోని అధిక సంఖ్యాకుల అభీష్టమునకు ప్రతికూలముగ, కొందఱు మహమ్మదీయుల కోరికను సఫలము చేయుటకై, వంగరాష్ట్రమును తూర్పువంగ (బెంగాలు) అనీ పశ్చిమ వంగయనీ విభజించిరి. ఆ విభజనను రద్దుచేసి మరల వానిని కలిపినగాని బ్రిటిషు ప్రభుత్వమునకు సహకారము నొసగరాదని బెంగాలీలు, అధిక సంఖ్యా



మహారాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ వై. బి. చావన్

కులు, తీర్మానించిరి. ఆయాందోళనము సుమారు పదిసంవత్సరములు జరిగిన పిమ్మట విభజన రద్దయినది. మరల సంయుక్త వంగ రాజ్య మేర్పడినది. వంగరాజ్య విభజనను ఖండించు ఉద్యమముతో దేశమున అప్పటి బ్రిటిషు ప్రభుత్వముతో సలుపబడిన పోరాటము విపరీతమయ్యెను.

వంగరాజ్య విభజన రద్దయినది. ఆ వేళ దేశములో నైక్యత ఏర్పడినది. ఎందుచేత? అప్పటి వంగరాజ్యములోని నివాసులు అందరును వంగీయులై వంగభాషను మాటలాడు వారగుటయె ముఖ్యమైనందుచేత.

ఒకేభాషను మాటలాడువారిని, వారికోరికకు ప్రతికూలముగ రెండు రాష్ట్రములలో నుంచుట యనుచితమను సిద్ధాంతము నిరూపింపబడినది. ఆ నిరూపణతో ఒకే రాష్ట్రమున రెండుమూడు భాషలను మాటలాడు వారిని, వారి యిష్టమునకు ప్రతికూలముగ నొకే రాష్ట్రమున నుంచుట యనుచితమని అప్పటి మద్రాసు రాష్ట్రమునందుండిన ఆంధ్రులకు స్పష్టముగ తోచినది. అందుచేత 1913 వ సంవత్సరమున ఆంధ్రులు ఆంధ్రోద్యమమును ప్రారంభించిరి.

ఆంధ్రరాష్ట్రోద్యమమునకు ఫలితముగ ఒరిస్సా వేరుగ ఏర్పరుపబడినది. వంగ, మద్రాసు రాష్ట్రములకు చెందిన ఓఢ్రులందఱు కలుపబడిరి. వంగ మద్రాసు రాష్ట్రముల విస్తీర్ణము తగ్గెను.

మద్రాసు రాష్ట్రములోని 11 జిల్లాలు మరికొన్ని సంవత్సరాలకు — స్వరాజ్యస్థాపనయనంతరము ప్రత్యేక ఆంధ్రరాష్ట్రముగ ఏర్పరుపబడినవి. ఆంధ్రులకు ఆంధ్రరాజ్యమునకూ కలుపబడి పోయినది. కేరళీయులకునూ ఒక రాష్ట్రమేర్పడినది. ఇటీవల కన్నడిగుల కందఱకును ఒక రాష్ట్రమేర్పరుపబడినది. అదియే ఇప్పటి మైసూరు రాజ్యము. కన్నడిగులకునూ ప్రత్యేక రాష్ట్రస్థాపనతో దేశమున కలుపబడి పోయెను.

సంయుక్త మైసూరు రాజ్యమేర్పడిన పిమ్మట బొంబాయిరాష్ట్ర విభజనోద్యమమునకు శక్తి హెచ్చెను. అంతకుపూర్వము గుజరాతీలు మహారాష్ట్రులు, — గడచిన ఏప్రెలు ఆఖరు వఱకు, — బొంబాయి రాజ్యములోనుండిరి.

సంయుక్త మద్రాసు రాష్ట్రమువలన ఆంధ్రులకపకారము గల్గుచుండినట్లే, సంయుక్త బొంబాయి రాష్ట్రమువలన మహారాష్ట్రులకు నష్టముగలుగుచుండినది.

సంయుక్త మద్రాసు రాష్ట్రమువలన ఆంధ్రుల హక్కులు పోవుచుండెను క్రమముగ. సంయుక్త బొంబాయి రాష్ట్రమువలన మహారాష్ట్ర జిల్లాలు అభివృద్ధికి దూరమగుచుండినవి. మద్రాసు రాష్ట్రవిభజనతో ఆంధ్రులు,



గుజరాత్ ముఖ్యమంత్రి
శ్రీ జీవరాజ్ మెహతా

లేదు, తమయభివృద్ధికై పాటుబడగల్గుచున్నారు. కేంద్రమునకూడ ఆంధ్రులు తమ తలశక్తి గల్గుచున్నారు. అలాగునసే కేంద్రమున మహారాష్ట్రులింక తలశక్తిగల్గియుందురు.

ఇక తోక ఆడుట తగ్గగలదు. తలకూ, దేహము సకంటకమనగూడా బలము హెచ్చునని మద్రాసు విభజన నిరూపించినది. బొంబాయి విభజనయూ నిరూపింపగలదు త్వరలో.

కాని ఇట్టి విభజనలవలన కొన్ని ఇబ్బందులేర్పడినవి. ఒరిస్సా నిర్మాణమువలననూ, ఆంధ్రనిర్మాణమువలననూ, కొన్ని ఆంధ్రభాగములు ఆంధ్రరాష్ట్రమునకు చెందలేదు. ఆంధ్ర కాపురములుండిన, ఉన్న, విశాఖపట్టణ [illegible] ఒరిస్సా వారికిగాని [illegible] వుండలేదు. [illegible] చిన్నచిన్న ప్రాంతములను ఆంధ్రనుండి [illegible]

—తరువాయి 11 వ పేజీలో







**శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్**

తిరుపతి—చిత్తూరు జిల్లా.

**15–5–60 తేదీన సంపూర్ణ దక్షిణదేశ యాత్ర**

రామేశ్వరం, ధనుష్కోటి, కన్యాకుమారి, మధుర వగైరా 47 క్షేత్రములు. రెండుపూటల బ్రాహ్మణభోజనము, స్నాన దర్శనాదులకు కావలసిన సౌకర్యములు. రిక్షాబండి చార్జీలతో ప్రతియు రాకపోకలతో సహా. రూ. 125/- లు మాత్రమే.

వివరములకు:- కె. యస్. చౌదరి - తిరుపతి—చిత్తూరుజిల్లా

**పాత్రుడుగారి బాలసంజీవిని** (రిజిస్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

**డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్**

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 బి.

బ్రాంచి:- 7, పారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందులషాపులలోను దొరకును



బ్రాంచి: ట్రంకురోడ్డు—నెల్లూరు; ఏజన్సి: పోస్టాఫీసుకొద్దు—[illegible]

## కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 70 of 1953.

పీల్చారి గురునాథం వగైరాలు —వాదులు.
కంకు చినమర్చాయుడు వగైరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీ అమలులో యీ దిగువ షెడ్యూలులో కనబరచిన ఐటములను పై కోర్టులో 30-5-60 తేదిన బహిరంగముగా యేలము వేయబడును.

—: షెడ్యూలు :—

నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను ఇలాకా ఉదయగిరిలో చేరిన, ఉదయగిరి తాలూకా, పెదమాచనూరు గ్రామములో 1-వ ప్రతివాదికి హక్కు-అనుభవంగల ఆస్తివివరము:-

(1) నె 115 రు పట్టా దాఖలా మెట్ట సర్వే నె 294 రు యం 3-23 ట్లు శిస్తు రు. 2-7-0 గల భూమిలో యం 0-50 ట్లుకు హద్దులు:- [తూ] ప్రతివాదుల శా॥ దిబ్బ-యిండ్లు-ప్రహరీగోడలు [ద] ఈ నెంబర్లోని మందవ నాగయ్యభూమి [ప] యీ నెంబర్లోని కంకు పుల్లయ్య భూమి [ఉ] పెద్దబావివద్దకు పోవు దారి, నీలితొట్టి యీ హద్దులలోని యం 0-50 సెంట్లు తూర్పు కంపు నె 293 రులోని పెద్ద బావినీరు పారుదల పంటకాల్వ చెట్లువగైరా హక్కుగల బావిన్నీ, భూమిన్నీ సర్కారు పాట రూ. 1000/- లు.

(2) డిటో పట్టా సర్వే నె 294 రు యం 3-24 సెంట్లు డిటో భూమిలో పరివక ప్రదేశం యం 0-50 ట్లుకు హద్దులు:- [తూ] యీ నెంబరులోని మందవ నాగయ్య, కంకు పుల్లయ్యగార్ల భూమి [ద] కంకు కోటపనాయుడు గారి తాలూకు, వల్లెం కొండయ్యకంపు [ప] నె. 308/1 రు సర్వేలోని కొత్తబావిపుడ్డి-కాలువ [ఉ] కంకు మునెయ్య శా॥ భూమి. యీ హద్దులలోని యం 0-50 ట్లు పడమటి కంపు కొత్తబావిలోని నీటిపారుదల హక్కు నానావిధ వృక్షములు సర్కారు పాట రూ. 1000/- లు.

(3) నె 71 రు పట్టా సర్వే నె 308/1 రు యం 3-71 ట్లు, శిస్తు రూ. 2-13-0 లు గల భూమిలో యం 0-30 ట్లుకు హద్దులు: [తూ] కంకు పుల్లపనాయుడుభూమి [ద] ఆరిగల చిన్నయ్యభూమి [ప] రోడ్డు [ఉ] మందవ నాగయ్య భూమి. యీ హద్దులలోని కొత్త కంపు యం 0-30 ట్లు భూమికి కొత్తబావి నీటి పారుదల హక్కున్నూ, నానావిధ వృక్షములున్నూ సర్కారుపాట రూ. 600/- లు.

(4) డిటో పట్టా సర్వే నె 296 రు యం 5-60 ట్లలో యం 0-75 ట్లకు హద్దులు:- [తూ-ద] ప్రారంభోకు [ప-ఉ] మందవ నాగయ్య నడింపంపు. యీ హద్దులలోని యం 0-75 ట్ల భూమికి కొత్తబావి నీటిపారుదల కాల్వహక్కు నానావిధ వృక్షములు సర్కారు పాట రూ. 1500/- లు.

(5) నె 221 రు పట్టా దాఖలా సర్వే నె 329 యం 7-78 ట్లు నె 71 రు పట్టా సర్వే నె 330 రు యం 3-74 ట్లు నె 130 రు పట్టా దాఖలా సర్వే నె 331 రు యం 10-98 ట్లు. కల్లు: యం 22-50 సెంట్లు. యిందులో 1, 5 ప్రతివాదులకు సమిష్టిన హక్కు అనుభవముగల మెట్టభూమి సర్కారుపాట రూ. 1500/- లు.

(6) నె. 50 రు పట్టా సర్వే నె. 204 రు యం 10-68 ట్లు సర్వే నె 505 రు యం 2-43 ట్లు సర్వే నె 506 రు యం 0-94 ట్లు యీభూములు యం 14-05 ట్లలో పుల్లయ్య సమిష్టిన సగంగాక 1-వ ప్రతివాదికి సమిష్టిన హక్కుగల సగం యం 7-2½ ట్లు మెట్టభూమి. సర్కారుపాట రూ. 1500/- లు.

—యం. రామస్వామిఅయ్యర్,
వాదుల అడ్వొకేటు.

# మద్రాసు భూ పరిమితుల బిల్లు

## శ్రీయుతులు రామస్వామిరెడ్డియార్, పతంజలి శాస్త్రి, లక్ష్మణస్వామిమొదలియార్‌గారల అభిప్రాయాలు

మద్రాసు భూ పరిమితుల బిల్లుమీద శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియారు, శ్రీ పతంజలిశాస్త్రి, శ్రీ లక్ష్మణస్వామిమొదలియార్‌గారలు వెలిబుచ్చిన అభిప్రాయాలను దిగువ ఇస్తున్నాము. వీరిలో ఒకరు పాలనానుభవంగల రైతు; ఒకరు న్యాయశాస్త్రధురీణులు; మరొకరు విద్యావేత్త. బిల్లు మద్రాసుదేఅయినా, భూ పరిమితుల విషయంలో వున్న సాధకబాధకాలు, కష్టనష్టాలను గూర్చి అనుభవపరులైన వీరు వెలిబుచ్చిన అభిప్రాయాలు అన్ని రాష్ట్రాలకు వర్తిస్తవి. అందువల్ల 'జమీన్‌రైతు' పాఠకులు ముఖ్యమైన యీ సమస్యపై యీ పెద్దల అభిప్రాయం తెలుసుకునే అవకాశం కల్గించుటకు, వారి వుపన్యాసాల సారాంశాన్ని దిగువ యిస్తున్నాము.

—సం. జ. రై.

మద్రాసు భూసంస్కరణల బిల్లుమీద ఆ శాసనసభలో, శాసనమండలిలోగూడా చర్చ జరిగి, సెలక్టుకమిటీకి పంపబడింది.

బిల్లు యిటు స్వంతపక్షము, అటు ప్రతిపక్ష తీవ్ర విమర్శలకు గురియైనది. కొందరు ప్రతిపక్షీయులతోపాటు కాంగ్రెస్ వాదులు కూడా బహిరంగంగా యీబిల్లు రైతులకు అన్యాయంచేస్తున్నదని విమర్శిస్తే, యిది భూస్వాములకే అనుకూలమని కమ్యూనిస్టులు తూర్పారబట్టారు.

బిల్లులోని మూడు ముఖ్యమైన అంశాలమీద ఎక్కువగా సభ్యుల విమర్శలు జరిగినవి. మిగులు భూమి పంపక ప్రసక్తి లేకపోవడం; మార్కెటు విలువనుబట్టిగాక, హీనమైన పరిహారం, అదికూడా బాండ్లరూపంలో చెల్లించడం; స్త్రీధనం, మతాదాయసంస్థల ఆస్తులు — యీ అంశాలపై బిల్లుతో పెక్కుమంది సభ్యులు ఏకీభవించలేకపోయారు.

శాసనసభలోకంటే, కౌన్సిల్‌లో ప్రభుత్వం ఎక్కువ వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ వ్యతిరేకతకూడా సామాన్య సభ్యులనుండిగాదు;— మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామస్వామిరెడ్డియార్, సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ పతంజలిశాస్త్రి; మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టరు లక్ష్మణస్వామి మొదలియార్ మున్నగు హేమాహేమీలనుండి ప్రతిఘటన వచ్చింది. వీరి ఉపన్యాసాలలో రైతుదృక్పథము, రాజ్యాంగ సంబంధమైన న్యాయాన్యాయాలు మున్నగు అనేక విషయములువచ్చినవి. మద్రాసు భూగరిష్ఠపరిమితి నిర్ణయం బిల్లుమీద పై ముగ్గురు నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాల సారాంశాన్ని దిగువ యిస్తున్నాము.

### లక్ష్మణస్వామి మొదలియార్

న్యాయానికి, ధర్మానికి, నీతికి, మర్యాదకు అన్నిటికీ యీ బిల్లు వ్యతిరేకం. ఇది నిర్బంధంగా ఆస్తిని లాగివేసే స్వభావంగలిగి వున్నది. దీనిని ఏ నాగరిక ప్రభుత్వమూ మెచ్చదు. ఇదికేవలం రైతువర్గానికే పరిమితమౌతుందని భావిస్తే పొరపాటుబడ్డారని చెప్పవలసి వుంటుంది. మున్ముందు బలవంతంగా ఆస్తులను లాగివేసే ప్రభుత్వవిధానానికి యిది నాంది. అందువల్ల యీ బిల్లును అందరూ జాగ్రత్తగా పరిశీలించాల.

దేశంలో భూదాహం వున్నదని, దాని నెట్లయినా తీర్చాలంటున్నారు. కాని దేశంలో వుండేది ఒక్క భూదాహమే గాదు;— ఉద్యోగాలదాహం, మంత్రి పదవుల (అధికార) దాహం — యిలాంటి దాహాలనేకమున్నవి. అందువల్ల ఒక్క భూదాహాన్నిగూర్చి మాట్లాడకుండావుంటే బాగుంటుంది.

దైవదూత్రాలవలె ఆస్తి పవిత్రమైంది కాదనే అభిప్రాయం ప్రబలితే, దేశంలో అరాజకం, నియంతృత్వం ప్రబలుతాయి. జమీందారుల, ఇనాందారుల విషయంలో చేసినవాదాలు భూకమతాల పరిమితుల విషయంలో వల్లించడం సబబుకాదు. రాత్రింబగళ్లు చెమటోడ్చి శ్రమించి, ప్రతిపైసాను భూమిమీద పెట్టుబడిపెట్టి పంటలుపండించే రైతు దేశానికి అపకారం చేస్తున్నారని ఎవరైనా చెప్పగలరా? మనం మరేదో ప్రపంచంలో వున్నట్లుంది.

మీరు (అధికారపార్టీ) అధికసంఖ్యాకులుగా వున్నారు. అందువల్ల మేము ఏదిచెప్పినా అరణ్యరోదనమే కాగలదు. పరిమితులు విధించబడిన భూమి మోసంతో, అనుచిత మార్గాలలో సంపాదించబడిందా? కానేకాదు. అది కాయకష్టంతో గౌరవప్రదంగా ఆర్జించిన ధనంతో కొనబడింది. ఒకపురుషుడుగాని, స్త్రీగాని తమబిడ్డలకోసంగా దానిని సంపాదించి వుంచి వుండవచ్చు; అతడు చనిపోతాడు; కడుపుకట్టుకొని కూడబెట్టుకున్న ఆ భూమి ఇప్పుడు అతనిభార్యకు లేకుండా చేస్తారు! పన్నులన్నీ చెల్లించి, న్యాయమార్గంలో పొందిన కష్టార్జితమైన ఆస్తిని యిప్పుడు లాగుకోవడంకంటే అన్యాయం వేరొకటుండబోదు. కష్టపడి అలా ధనార్జన చేసినవారు "నీవు చాలదబ్బుకూడబెట్టావు. అదంతా యిప్పుడుయివ్వు" అని కోరబడుతున్నారు. అది కూడా న్యాయ, ధర్మవిరుద్ధంగా నిర్బంధపద్ధతిలో తీసుకుంటున్నారు.

స్త్రీధనం భూములను బిల్లు పరిధిలోకి తేవడం న్యాయంగాదు. స్త్రీధనం పరాయియింటికి పోయే స్త్రీకి స్వాతంత్ర్యాన్ని, ఒక గౌరవస్థానాన్ని చేకూర్చుతుంది. తరతరాలుగావర్ధిల్లుతున్న హిందూసంఘ ఆచారాలను బిల్లులోని అంశాలు ప్రతిఘటిస్తున్నవి. ఆహారసమస్యను మరింత క్లిష్టంచేయుటకే యీబిల్లు చక్కగ ఉపకరిస్తుంది. మన ఆహారమంత్రి, విదేశాలనుండి ఆహారధాన్యాల దిగుమతిని రెట్టింపు చేయడంద్వారా, మనకు ఆహారాన్నిస్తారు.


### పతంజలిశాస్త్రి

మనదేశంలో, సాగుకు లాయకైన భూముల పరిస్థితి ప్రత్యేకమైనది. కొద్ది వ్యక్తులు పెద్దపెద్దగల భూమితో బహుళ జనాభాకు తిండి కల్పించవలసి వస్తున్నది. భూములన్నీ ఏ కొలదిమంది హక్కుభుక్తంలో వుండకుండా చూడడం ప్రజాక్షేమందృష్ట్యా అవసరం. పెద్దచిన్న భూకమతాలన్నింటినీ పరిగణించినప్పుడు యీ శాసనం ఏ కొద్దిమందికో వర్తిస్తుందని సంతృప్తి చెందరాదు. ఏ శాసనానికైనా ఒక ప్రజోపయోగం వుండాలె. కాని యీ బిల్లులో, ప్రజలకు లాభించే సంకల్పం వెల్లడికావడంలేదు. ఈ బిల్లు పీఠికలో, భూకమతాలమీద పరిమితులు నిర్ణయించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని మాత్రమే చెప్పబడింది. దానంతటది, ఒక ప్రయోజనం కానేరదు. ఈ బిల్లు ఉద్దేశ్యాలు, కారణాలు అను పేరిట, ప్రజోపయోగం జాస్తిగా కనిపించుటలేదు. భూమి యాజమాన్యంలోగల ప్రత్యక్షమైన అసమానతలను తగ్గించవలెనని ప్లానింగ్ కమిషను ఆదేశించినట్లు మాత్రమే ఒకచోట చెప్పబడి వుంది. అంతమాత్రాన ప్రభుత్వం యింత తీవ్రంగా వెళ్లనక్కరలేదు. ఇది న్యాయమైన సమస్యకాదని ప్రభుత్వం చెప్పజాలదు. ఎందువల్లనంటే రాజ్యాంగంలో ఒక ప్రజోపయోగంస్థితి, అతివివాదాస్పదమైన సమస్యగా కోర్టులకెక్కింది. అనేక సుప్రీంకోర్టు తీర్పులను బట్టి ఏది ప్రజోపయోగం ఏదికాదు అనేది నిర్వచించడం చాలకష్టంగా వుండేవది. ప్రభుత్వ బొక్కసమును నింపడానికి వ్యక్తుల ఆస్తులను తీసుకోవడం ఎప్పుడు కూడ ఒక ప్రజోపయోగం కాజాలదు. దానికి సరైనమార్గం పన్నులను విధించడమే. కాకులు అసంఖ్యాకం గావచ్చు. గ్రద్దల సంఖ్య పరిమితం గావచ్చుకాని కాకులను కొట్టి గ్రద్దలకు వేయడం సరైన విధానం కాదు. పలానిది ప్రజోపయోగమని ఖచ్చితంగా విభజించ నవసరంలేదని కొన్ని తీర్పులున్న విషయం నాకుతెలుసు. అయినప్పటికీ, శాసనాలనుండి సేకరించిన దానిని బట్టి ప్రజోపయోగం చాలినంతగా వుండాలె. కాని యిక్కడ ప్రజోపయోగమును వెల్లడిచేయడం, యీ బిల్లును రూపొందించిన వుద్దేశ్యంగా వున్నట్లులేదు. వారు లాండ్ అక్విజిషన్ చట్టంలోని పాతమాత్రమును అనుసరించినట్లున్నది. ఈ చట్టంలో భూమిని స్వాధీనం చేసుకోవలసిన అవసరమేర్పడిందని కలెక్టరు ప్రకటన జేస్తే చాలు. ప్రజోపయోగం కోసం పొందినట్లు భావించవలసినదే, ఏనాడో బట్టబయలైన మాత్రిం.

ఆస్పృశుల వార్ల బాధ తప్పించుకోవాలన్నా, పెళ్లిళ్లు, పండుగలు ఖర్చులభరించాలన్నా యీ బిల్లులో నిర్దేశించిన భూగరిష్ఠ పరిమితి జాస్తిగా చాలజాలదు. హిందూ న్యాయశాస్త్రం ప్రకారం యుక్తవయస్కుడైన పుత్రుడు ఎప్పుడైనా కుటుంబంనుండి వేరై, ఆస్తిలో తనవాటాను కోరవచ్చు. కుటుంబ ఆస్తిలో అతను తన కోర్కెతో, కుటుంబ పోషణకు 30 ఎకరాల భూకమతమును కోరితే, ఆ పరిస్థితిని ఎదుర్కొనడానికి యీ బిల్లులో ఏ అవకాశమైనా వున్నదా అని అడుగుతున్నాను?

స్త్రీధనం ప్రత్యేకమనీ, దానిని భర్త ఆస్తిలో కలపకూడదనీ న్యాయశాస్త్రం నిర్దేశించివున్నది. స్త్రీలకు ఆహక్కు లేకుండా

—తరువాయి 8-వ పేజీలో



# మంచినీటికి కనిగిరి పౌరుల తహతహ!!

—o—

## తక్షణం రెండు నీటి లారీలను పంపవలసిందిగా ప్రభుత్వానికి మండల కాంగ్రెసు విజ్ఞప్తి

టవున్‌లో నీటికి పౌరులు తహతహలాడి పోతున్నారు. రాత్రింబవళ్ళు తంటాలుబడ్డా గ్రుక్కెడు మంచినీరుగూడా దొరకడం లేదు. మరీ 10, 11 వార్డులలోని ప్రజల పరిస్థితి దుర్భరంగా వున్నది. నీరు అమ్ముటనుండి వలసపోవలసిన పరిస్థితులేర్పడినవి. టవును కంతా ఆధారమైన చెరువులో నీరు అడుగంటింది. దానిలో వున్న ఆ కొద్దినీరు పాచిబట్టి పోయినా, విధిలేక వాటినే పడుకట్టి వాడుకుంటున్నారు. స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు చూలాసాహెబు (శాసనసభ్యుడు), దేవిరెడ్డి లక్ష్మిరెడ్డి, సంగయ్య, బి రామసుబ్బారెడ్డి, వి. వి. కొండయ్య, కాశిం సాహెబుగారలు సమావేశమై, టవున్ నీటి కరువునుగూర్చి చర్చించి, ఇక ఏ మాత్రం ఆలసించినా విషమపరిస్థితులేర్పడగలవని, కావున తక్షణం ఏదైనా ఏర్పాటు జేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, మంత్రులకు, జిల్లా కలెక్టరు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షునికి టెలిగ్రాము లిచ్చారు.

* * *

కనిగిరి మండల కాంగ్రెసు సంఘం 2 తేదీ సమావేశమై కనిగిరి నీటికరువును గూర్చి చర్చించి, వెంటనే రెండు నీళ్ళ లారీలను సరఫరా చేయవలసిందని, ఆలస్యము జరిగిన యెడల ప్రజలు నీరులేక అల్లాడవలసి వస్తుందని ఆంధ్రప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి పాలేరు కుళాయిల స్కీమును అలస్యం లేకుండ అమలు జరుపవలసిందిగా గూడా కోరుతూ తీర్మానించారు. ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రభృతులను కలుసుకొని, పరిస్థితిని వివరించుటకు, రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. రామసుబ్బారెడ్డిగారిని హైదరాబాదుకు పంపారు. —ఓ. వి.

### కుడితిపాళెం పాఠశాలభవనం

కీర్తిశేషులు టంగుటూరు రామరెడ్డి, పుచ్చలపల్లి వరదారెడ్డి గారల జ్ఞాపక చిహ్నంగా నిర్మితమైన ప్రాథమిక పాఠశాల నూత్నభవన ప్రవేశోత్సవం 2 తేది శ్రీ కేతాల లక్ష్మీనరసారెడ్డిగారిచే జరుపబడింది. బుచ్చి పంచాయతీ అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు అధ్యక్షతవహించారు. గ్రామాభ్యుదయ కృషిలో పాల్గొని, పంచాయతీ సమితులను జయప్రదం చేయవలసిందిగా లక్ష్మీనరసారెడ్డి, గోపాలకృష్ణారెడ్డిగారలు విజ్ఞప్తి చేశారు. ఇందుకూరుపేట సమితి సాంఘిక విద్యా ప్రచారకుడు బి. వెంకటేశ్వర్లుగారు వందన సమర్పణం చేశారు.

ఈ పాఠశాలకు శ్రీ టంగుటూరు లక్ష్మీనరసారెడ్డిగారు 25 సెంట్ల స్థలాన్ని దానం చేయగా, చిరుదవోలు వెంకురెడ్డిగారు 3 వేల రూపాయలను విరాళంగా యిచ్చారు.

అతిథులకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు 'టీ' యివ్వగా, శ్రీ టంగుటూరు లక్ష్మీనరసారెడ్డిగారు రాత్రి విందు చేశారు. —ఓ. వి.



గత 23 తేదీ కావలి హస్పిటల్‌లో శ్రీ పి. కోటారెడ్డి, శ్రీ బి. తిరుపతిరెడ్డి గారలచే నిర్మాణమైన విజయలక్ష్మి ప్రసూతివార్డుకు పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

### వాసిలి తుమ్మ అడవి

చెరువులో తుమ్మ చెట్లు బలిసిపోయి, నీరు గూడా తక్కువ నిలుస్తున్నది. ఈ తుమ్మ పూటపూర చేలుచవుడు తేలిపోతున్నవి. ప్రభుత్వం యీ అడవిని ఎందుకు కాపాడుతున్నదో? దీనివల్ల ప్రభుత్వానికి లాభమేమీ లేదు; పైగా రైతులకు నష్టం. కావున యీ వేసవిలోనే యీ తుమ్మ చెట్లను తీలంపాడి, రైతులకు సహాయపడవలసిందిగా కోరుతున్నాను. —గంగా కొండయ్య.

### చవటపాళెం శిబిరం

వెంకటాచలం సమితి ఆధ్వర్యంలో గత 25 నుండి 27 తేదీవరకు చవటపాళెంలో గ్రామ సహాయకుల శిక్షణశిబిరం జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు శిబిరాన్ని ప్రారంభిస్తూ, గ్రామసేవకులను అభివృద్ధి కార్యాలకు అడ్డురానివ్వవద్దని పురోధించారు. సభకు సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారు అధ్యక్షత వహిస్తూ, దర్శి పొదిలి ప్రాంతంకంటే యీ ప్రాంతం ఎక్కువ వెనుకబడివున్నదని, యిచ్చట పరిస్థితులను స్వయంగా తెలుసుకొనే అవకాశం కల్పించుటకే శ్రీ చెంచురామానాయుడుగారిని ఆహ్వానించామని, ఈ ప్రాంతీ అభివృద్ధికి తగిన సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటరావు, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, బి. డి. ఓ. శ్రీ కామేశ్వరరావు ప్రభృతులుగూడా ఉపన్యసించారు. శిబిరనిర్వహణకు శ్రీ కటారు చెంచుకృష్ణయ్యనాయుడు, శ్రీ దశరథరామయ్యనాయుడు, శ్రీ పెద్దిశెట్టి రంగసనాయుడు ప్రభృతులు ఎంతో సహకారాన్నిచ్చారు. —ఓ. వి.

### వెంకటగిరి పాఠశాల

పాతకోట జూనియర్ బేసిక్ పాఠశాలలో, శ్రీ చీకల సుబ్బారావు అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం జరిగింది. శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారిచ్చిన బహుమతులు పిల్లలకు యివ్వబడినవి. శ్రీమతి దుర్గాబాయి గారి సేవలు కొనియాడబడినవి. ప్రధానోపాధ్యాయుడు వందన సమర్పణం చేశాడు. సభానంతరం తేనీటివిందు జరిగింది. —ఎల్. మీరయ్య.

## ఇతర జిల్లాలు

### యర్రగొండపాళెం బైఎలక్షన్‌లో నామినేషన్లు

యర్రగొండపాళెం నియోజక వర్గంలో, జరుగనున్న శాసనసభా ఉపఎన్నిక సందర్భంలో, కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ జల్లిరామిరెడ్డిగారు, కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీ పూల సుబ్బయ్యగారు నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీ యస్. వెంకటయ్య రాజీనామా చేసిన ఫలితంగా యీ ఉపఎన్నిక ఏర్పడింది.

పోలింగు యీ నెల 29 తేదీన జరుగుతుంది.

### గుంటూరు వర్తకసంఘంచే శ్రీ సుందరయ్యకు సన్మానం

గుంటూరుజిల్లా అఖిలవర్తక సంఘంవారు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారికి సన్మానం చేయడం ఆశ్చర్యకరమైన విషయం. ఆ సన్మాన సభలో శ్రీ సుందరయ్యగారి ప్రసంగం, అంతకంటే విస్మయాన్ని కలిగించింది. వర్తకులను దొంగలుగా చూసే ప్రభుత్వవిధానం సరికాదనీ; లక్ష రూపాయల టర్నోవరు గలిగిన వ్యాపారస్తులను, కనీసం 50 వేల టర్నోవరు వచ్చే వారిని అమ్మకం పన్నునుండి మినహాయించాలనీ, తన యీ సూచనను అమలు జరిపినట్టుయితే ప్రభుత్వానికి వచ్చే 10 కోట్ల ఆదాయంలో తగ్గేది 1 కోటి రూపాయలకన్న మించదని సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్యగారు చెప్పారు. దేశంలో కష్టజీవులుగావున్న కోట్లకొలది ప్రజానీకం వ్యవస్థలో వర్తకులనుగూడ ఒక భాగంగా శ్రీ సుందరయ్య చేర్చుకున్నారు. దీనిని సుందరయ్యగారి ధోరణిలో మార్పుగా చెప్పుకోవచ్చునా? లేక వర్తకుల్ని గూడ తమవలలో వేసుకొనే దానికి వేసిన ఎత్తుగా పరిగణించవలెనా?

### భద్రాద్రి యాత్రికులపై సుంకం రద్దు

ఖమ్మం జిల్లాపరిషత్తు స్థాయీ సంఘం ఇటీవల సమావేశమై, ఏటా శ్రీరామనవమి పున్నమి వాలకూ భద్రాద్రి రాముని దర్శనానికి వచ్చే లక్షలాది యాత్రికులపై భద్రాచలంలో పంచాయతీ విధిస్తూవుండిన యాత్రీకసుంకమును రద్దుచేయాలని నిర్ణయించింది.

### శ్రీశైలంలో మహారుద్రయాగం

శ్రీ వెల్లంకొండ స్వాములవారు శ్రీరామానంద సరస్వతీస్వామి ఆధ్వర్యాన శ్రీశైల మహాక్షేత్రములో విశ్వకళ్యాణార్థమై వైశాఖ శుద్ధ ఏకాదశి మే 7 తేదీ నుండి బహుళ నవమి గురువారం 19 తేదీవరకు 13 రోజులు మహారుద్రయాగం జరుగుతుంది. ప్రతిదినము ఉదయంనుండి రాత్రివరకు అభిషేక, పూజ, అనుష్ఠాన, హవన, అర్చన, పారాయణ, పురాణ, హరికథ, ఉపన్యాసాది కార్య

—తరువాయి 7-వ పేజీలో


బిల్డింగు రిపేర్లు - కాల్వల రిపేర్లు వగైరా పనులకు

****** టెండరు నోటీసు ******

నెల్లూరు తాలూకా, ఈదూరు పంచాయతీకి యీ క్రింద తెలుపబడిన పనులకు 30-5-60 తేది సాయంకాలం 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుడిపాజిటు ఆఫీసులో చెల్లించి సదరు రశీదును టెండరుతోటి జతపరచవలెను. సదరుతేది సాయంత్రం 5 గంటలకు ప్రెసిడెంటుగారిచే టెండర్లు తెరువబడును.

| పనివివరము: | ఎస్టిమేటు: | డిపాజిటు: |
|---|---|---|
| (1) స్కూలుబిల్డింగు వైట్‌వాషింగు | రూ. 40/- | |
| (2) ఆఫీసు బిల్డింగు రిపేర్లు - వైట్‌వాషింగు | రూ. 100/- | |
| (3) ఆయుర్వేద డిస్పెన్సరీ బిల్డింగు వైట్‌వాషింగు | రూ. 40/- | |
| (4) ఎలిమెంటరీ స్కూలు బిల్డింగు వైట్‌వాషింగు | రూ. 10/- | |
| (5) అంగడి కాల్వ - మెట్టకాల్వల రిపేర్లు | రూ. 120/- | |
| (6) పిల్లలపార్కు ఫెన్సింగు వగైరా | రూ. 1125/- | రూ. 75/- |

—వి. ఈశ్వరరెడ్డి, అధ్యక్షుడు. ఈదూరు పంచాయతీ.

## నృసింహ జయంతి

శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు మే 4 వ తేది నుండి 14 వ తేది వరకు జరుగుతున్నవి. 9 వ తేది కళ్యాణోత్సవం, 10 వ తేదీ ఉత్సవం, 11 వ తేదీ రథోత్సవం.

---

## నెల్లూరు మునిసిపాలిటీ ప్రకటన

నెల్లూరు మునిసిపాలిటీ, మద్రాసుబస్టాండులో క్రొత్తగా కట్టిన 15×16 విస్తీర్ణము గల రెండు క్రొత్తగదులను 1–6–60 నుండి 3 సం॥ల వాడుకొను హక్కును 16–5–60 తేది సోమవారము ఉ॥ 10–30 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలమువగైరా నిబంధనలు వగైరాల వివరములు మునిసిపల్ ఆఫీసు పని చేయు కాలములో తెలిసికోవచ్చును.

—కె. యల్. కాంతారావు,
మునిసిపల్ కమీషనరు.

---

## చోడవరం డి॥ ము॥ కోర్టులో

S. C. 538 of 59. E. P. 893 of 59.

పాలిమేర రాజాలు —వాది.

జర్రిపోతుల అచ్చిబాలు వగైరా—ప్రతివాదు.

1.వ ప్రతివాది తా॥ స్థిరాస్థి యాలంప్రకటన:

యీ నెంబరులో 1.వ ప్రతివాది తా॥ వీరవల్లి సబు డి॥ పాలేపల్లి పురవ్ కోమాపల్లి గ్రామంలోని నెం 9 రు పట్టా దాఖలా సర్వే నెం 159/F-1 రు యె 1–19 ట్లు కరిమితి గల జిరాయితీ పల్లంభూమి రూ. 1000/- లు మదింపుతో పై కోర్టు యెదుట 30–5–60 తేది ఉ॥ 11 గం॥కు వేలము వేయబడును. వివరములు వాదివకీలుగారివద్ద తెల్సుకొనేది.

—మంథా సుందరరామారావు,
వాది అడ్వొకేటు.

---

## కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 182 of 1959.

పాలట్ల సత్యనారాయణ —వాది.

కల్లూరి కేశవరావు —ప్రతివాది.

ప్రతివాదికి ఇందుమూలకముగా తెలుపు పది ఏమనగా:- పై నెంబరువాది అడుమానం దస్తావేజుబాపత్తు రూ. 85 లు రాబట్టుకొనుటకు దావాచేసినందుకు నోటీసునిమిత్తం 1–6–60 తేదీకి వాయిదా వేసియున్నారు. ఎవరికైనా అక్షేపణలు వున్నయెడల తెల్పుకోవలెను.

— వి. శ్రీనివాసరావు - వాదివకీలు.

---

## నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 67 of 53. E. P. 14 of 60.

ఆంధ్రా స్టేట్ Represented by జిల్లా కలెక్టరువారు —పిటీషనరు.

(1) నెల్లూరు కమలమ్మ వగైరాలు —రెస్పాండెంట్లు.

ఇందువల్ల తెలియజేయునది ఏమనగా:-

రెస్పాండెంట్లకు అనుభవముగల యీక్రింది స్థిరాస్థి 8–7–1960 తేదిన సాయంకాలము 4 గం॥కు యీ కోర్టువారి యెదుట యేలము జరుగబడును.

— షెడ్యూలు —

గూడూరు తాలూకా, కోట సబురిజిస్ట రులో చేరిన కొక్కుపాడు గ్రామములో:-

సర్వే నెం 478/బి రు [ద] కట్టు యె 2–00 ట్లు.
సర్వే నెం 481/సి రు [ద] కట్టు యె 2–00 ట్లు.

—కల్లు:- మొత్తం యె 4–00 ట్లు.

షెడ్యూలుమొత్తం రూ. 2000/- లు.

—డి. సుబ్రహ్మణ్యం,
గవర్నమెంటు ప్లీడరు.

---

# నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

## కావలి ఉపఎన్నిక: వెంకటరంగం పోటీ?

కావలి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కేతాల దశరథరామరెడ్డిగారు నిర్ణయింపబడ్డారు. వారిని నామినేషన్ దాఖలు చేయవలసిందిగా కూడా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డిగారు కోరారని తెలుస్తున్నది. ఇక కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు అభ్యర్థి నిర్ణయాధ్యాయం పూర్తిఅయినట్లే.

◆ ◆ ◆

ప్రజాపార్టీ ప్రతిపక్షీ ఒకటున్నది. తాను కావలిలో ప్రజాపార్టీ అభ్యర్థిని నిర్ణయిస్తానని, ప్రచారానికి పోయి దిగబోతున్నానని శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ఒక ప్రకటన చేశారు.

ప్రజాపార్టీకి కావలిలో ఎవరూ అభ్యర్థి దొరికినట్లులేదు. అందువల్ల నెల్లూరు నుండి కోట వెంకటరంగంగారిని దిగుమతి చేసేట్లున్నది. వెంకటరంగంగారు పోటీచేయని ఎన్నిక, ఓడిపోని ఎన్నిక యిప్పటికిలేదు. ఇక ముందుమాత్రం ఏముండబోతుంది లెండి!

వెంకటరంగంగారికి ధనసహాయం చేయము అని కావలి వర్తకసంఘంవారు స్పష్టంగా చెప్పారట. అంతేగాదు యిదివరకటివలె వారిని బలపరిచే వర్తకులుకూడా ఎక్కువ మంది వుండబోరు.

◆ ◆ ◆

దశరథరామరెడ్డిగారు విద్యాధికులుగావడం, అన్ని వర్గాలకు అనుకూలమైన వ్యక్తిగా వుండడం, కావలి కాల్వతవ్వకం జరగవలసి వుండడం – యీ అన్ని కారణాలవల్ల కాంగ్రెస్ విజయం తథ్యంగానే మనం భావించవచ్చు.

ఈ నెల 14 తేది నామినేషన్లకు ఆఖరు గడువు. 20 తేది వుపసంహరణలు; జూన్ 12 తేది పోలింగు.

## డాక్టరు గోపాలరెడ్డి

కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు రేపు (7 తేది) మధ్యాహ్నం 11.15 గంటలకు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు నుండి నెల్లూరు వస్తున్నారు. ఇప్పటికి నిర్ణయమైన కార్యక్రమం ప్రకారం వారు 9 తేది వరకు యిక్కడుంటారు. 10 తేది ఒంగోలు జిల్లా పర్యటనకు పోయి, 12 తేది నెల్లూరు వచ్చి, ఆ రాత్రి మెయిల్‌లో గుంటూరు పోయి, అక్కడనుండి 14 తేది హైదరాబాదు చేరి, ఆరోజే విమానంలో ఢిల్లీ పోయెదరు.

## శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు యీరోజు సాయత్రం 4 గంటలకు నెల్లూరు వచ్చేవారు. వీరు 9 తేది వరకు నెల్లూరులో వుండి, ఆరోజు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు పోయెదరు.

## మల్లయుద్ధ ప్రదర్శనలు

అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన మల్లవీరుల ఫ్రీస్టయిల్ కుస్తీ ప్రదర్శనాలు నెల్లూరులో జరుగుతూ అశేష గోపాలాన్ని ఆకర్షిస్తూ న్నవి. దారాసింగ్, రంధవా (దారాసింగ్ సోదరుడు), జమాల్ ఖాన్–వీరు భారత వీరులు; కింగ్ కాంగ్ (ఆస్ట్రేలియా), జార్జ్ వాక్ హాస్ (ఆగ్నేయ ఆసియా చాంపియన్), లిల్ సింగ్ (సింగపూరు), ఇల్ జిల్ లో (టర్కీ), మెహారుస్టర్ — వీరు విదేశీమల్లులు. వీరి ప్రదర్శనాలను 1, 4 తేదులలో తిలకించే భాగ్యం నెల్లూరు పౌరులకు కలిగింది. దారాసింగు – వాక్ హాస్‌లమధ్య జరిగిన కుస్తీ ప్రేక్షకులను చకితులను చేసింది. దారాసింగ్ అంటే ప్రపంచదిగ్విజయయాత్ర చేసి 252 పోటీలలో విజయలక్ష్మిని చేకొనిన యోధుడు.

8 తేది ఆదివారంనాడు మరొక ప్రపంచ విఖ్యాత మల్లయోధుడు కింగ్ కాంగ్ ప్రదర్శన మున్నది. ఇతని బరువే నాలుగువందల చిల్లర పౌనులట!

ఈ కుస్తీ ప్రదర్శనాలకు సంబంధించి ఒక నవ్వు పుట్టించే సంఘటన. 1 తేది ప్రదర్శనములో పాల్గొన్న మల్లుల పై, మన 'ఆంధ్ర టైగర్' - 'ఆంధ్రఛాంపియన్' యిత్యాది బిరుదాంకితులు శ్రీ ఎన్. కాంతారావుగారు ఛాలెంజిమీద ఛాలెంజి మూడు ఛాలెంజిలు విసరారు కరపత్రాలమీద! ఆ వీరులు ఇతని సవాలును స్వీకరించారు. కాని కాంతారావుగారి అడ్రసేలేదు! యెందుకండీ యీ పేక పోతు గాంభీర్యాలు, కరపత్రాల ఛాలెంజీలు - నెల్లూరుపరువు చెడగొట్టనా? ఆ ఏనుగులముందు మనం దోమలం, ఆ సింహాల ముందు మనం కుందేలం అనుకుంటే పోయే ప్రతిష్టేమీలేదేమో!

నెల్లూరువారికి అపూర్వమైన యీ కుస్తీపోటీల దర్శనభాగ్యాన్ని కల్గించిన కంట్రాక్టరులు అభినందనీయులు.

---

## హైదరాబాదు లేఖ

(పెందటి పేక కారవ)

నాటక ఎకాడమి కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త, శ్రీ బి. యన్. రెడ్డి, రాష్ట్ర వాస్తుశాస్త్ర నిపుణుడు శ్రీ ఫయాజుద్దీన్‌లతో, డిజైనులో తగు మార్పులకోసం ఒక సంఘాన్ని నియమించారు. అయితే మొదటి డిజైను సెలక్టు చేసినవారిలో వీరుకూడా వున్నారు కనుక దానికి "భారతీయస్వరూపం" ఇవ్వడంలో వారెలా తోడ్పడుతారో బోధపడడంలేదు. ఇదికాక రవీంద్రభారతి నిర్మాణం కోసం నిర్ణయించి శంకుస్థాపనకూడా చేసిన స్థలం విషయంలో ఏదో పేచీలు వచ్చాయని, అందువల్ల కట్టడంపని ప్రారంభించడంలో ఆలస్యం కావచ్చునని తెలుస్తున్నది.

ఫతేమైదాన్ వద్ద స్టేడియం నిర్మాణానికి మొత్తం 36 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ఇది తయారైనప్పుడు భారత దేశంలో అత్యుత్తమమైనదిగా పరిగణించబడుతుందని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. రవీంద్రభారతి, స్టేడియం – ఈ రెంటి విషయమై ప్రభుత్వ నిర్ణయాలు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే జరిగాయి. స్టేడియంచుట్టూ పెద్దపెద్ద దుకాణాలు ఆఫీసుగదులు నిర్మిస్తారట. ఇది జరిగినప్పుడు బషీర్ బాగ్ ప్రాంతమంతా బ్రహ్మాండమైన, సుందరమైన షాపింగ్ సెంటర్ గా వృద్ధిచెందుతుందని అధికార్లు ఊహిస్తున్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కేంద్ర ప్రభుత్వంలో చేరిన తరువాత కళలతో, సాహిత్యంతో ప్రత్యక్షసంబంధం కలిగి, వాటిని ప్రోత్సాహంచేసే మంత్రులు ఎవరూలేరే అనిపించింది. కాని బ్రహ్మానందరెడ్డిగారు ఆలోటును అందరికీ సంతృప్తికరంగా తీరుస్తున్నారని చెప్పాలి. తమకు కళల్లో ప్రవేశం లేకపోయినప్పటికీ వాటిలో అభిరుచివుంది కాబట్టి వాటిని పెంపొందించడంలో అవకాశమున్నంతవరకు తోడ్పడం చేస్తానని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు.

ఆయనదగ్గర "పెండింగు" లో వున్న ఫైళ్ళుఅంటూ వుండవని సెక్రెటేరియేటులో చెబుతారు. పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో కళా వెంకటరావుగారి తరువాత అంతటివారని ఒక అధ్యక్ష అధికారి అన్నారు.

నాటకాలు, నృత్యాలు లాంటి ప్రదర్శనలకు ప్రారంభోత్సవాలకో, అధ్యక్షత వహించడానికో వెళ్లినపుడు కార్యక్రమం సమాప్తమయే వరకు బ్రహ్మానందరెడ్డిగారు కూర్చుంటారు. ఆర్థికశాఖను ఈయన అధికర్యం లభించడం రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలకేకాక రాష్ట్ర విద్యావిషయక, సాంస్కృతిక కార్య కలాపాలకుకూడా ఎంతో సహాయకారని వేరే చెప్పనక్కరలేదు. ఈయన ఆర్థిక మంత్రిత్వం ముగియకముందే నాగార్జున విశ్వవిద్యాలయం పునరుద్ధరణ జరుగుతుందని కూడా ఆశించవచ్చు. (2–5–60)

---

# కారుప్రమాదంలో దుర్మరణం పాలైన లక్ష్మీకాంతం

## నిరాధారమైన వారి కుటుంబానికి సహాయపడవలసిందిగా మండల ప్రముఖుల విజ్ఞప్తి

శ్రీయుతులు తిక్కవరపు రామరెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, అత్తివరపు వెంకట్రామరెడ్డిగారలు యీ క్రింది విజ్ఞప్తి గావిస్తున్నారు.

హైదరాబాదునుండి మన కలెక్టరుగారు వస్తుండినకారు, 11–4–60 తేది విచారకరమైన, దురదృష్టకరమైన ప్రమాదానికి గురయి కార్యదర్శులు శ్రీ యన్. లక్ష్మీకాంతం దుర్మరణం చెందారు.

శ్రీ లక్ష్మీకాంతంగారిమీద ఆధారపడిన వారు ఏడుమంది పిల్లలు—ముక్కుపచ్చలారని పసికందులు—భార్యావున్నారు. ఈ మధ్యం పుల్లవల్ల వారి కుటుంబం దుస్థితిపాలైంది. ఆసలే వారిది పేదకుటుంబం. కుటుంబ పోషకులు మరణించుటతో, లక్ష్మీకాంతం భార్య, పిల్లలు నిరాధారులైనారు. వారికి పూటగడవడమే బహుకష్టంగావుంది. వారి నిస్సహాయస్థితి హృదయ విదారకంగావుంది. వారు ప్రజల సానుభూతికి ఎంతైనా అర్హులు. వారికి సహాయపడడం మనధర్మం.

శ్రీ లక్ష్మీకాంతం కుటుంబంపట్ల సానుభూతిగలవారందరు తమకుతోచిన విరాళములను శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారికి మనిఆర్డరుద్వారా గానీ, చెక్కుద్వారా గానీ పంపప్రార్థన. సహృదయులందరూ, ముఖ్యంగా దాతలు యథోచితంగా సహాయపడవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాము.

# ఔత్సాహిక నటులకు ఆప్త బంధువు, నవరస సింధువు

—o—

## స్వర్గీయ కాశీచెంచు చిత్రపటావిష్కరణ: పద్మశ్రీ స్థానం పూర్వస్మృతులు

ఆంధ్రదేశంలో 'సుబ్బిశెట్టి'గా, 'వీరబాహుడు'గా పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రముఖ రంగస్థల నటకుడు కీ. శే. కాశీచెంచు సుబ్రహ్మణ్యం తైల చిత్రపటమును, యీ నెల 3 తేది పురమందిరంలో, పార్లమెంటు సభ్యులు శ్రీ రెబాల లక్ష్మీనరసారెడ్డి ఆవిష్కరించారు. సింహపురి కళా సమితి యాజమాన్యాన జరిగిన నాటి మహోత్సవమునకు, శ్రీ తూములూరు శివరామయ్య పంతులుగారు అధ్యక్షతవహించారు. నెల్లూరు నగరంలోని నటకులు, నాటకాభిమానులు చాలమంది పాల్గొన్నారు.

సభాధ్యక్షులు శ్రీ శివరామయ్య పంతులుగారు మాట్లాడుతూ, కాశీచెంచు ఛాయాచిత్రం పురమందిరంలో వుండతగినదనీ, చెంచు దాదాపు 30 నాటకాలలో, అయిదారు సినిమాలలో వేషధారణ చేశారనీ, నాటక వేషధారణే జీవితాశయంగా పెట్టుకున్నారనీ, చెంచు గొప్ప నటకుడనీ చెప్తూ, ఆయనకీర్తి శాశ్వతంగా వుండుగాకయని కోరారు. పాతకాలపు నాటకాలుఆడి జనసామాన్యాన్ని మెప్పించలేము కాబట్టి మరలా నాటకసమాజాలు వర్ధిల్లడం సాధ్యం కానిదని అన్నారు.

మందాకినీ పత్రిక సంపాదకులు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి కాశీచెంచు గుణవిశేషాలను, వారి నటనాకౌశల్యమును గురించి మాట్లాడుతూ, చెంచుగారిది శిశుప్రవృత్తి అనీ, వారు నిగర్వి, సౌమ్యులు అనీ, అందువల్లనే పెద్ద నటకుడు అయ్యారన్నారు. నెల్లూరుమండల నాటక చరిత్రలో కాశీచెంచుకు విశిష్టస్థానమున్నదనీ, వారు నాటకకళ ఆశే సిద్ధాంతమునకు ప్రతినిధిగా, సజీవంగా, ఆణిముత్యంగా విలసిల్లారన్నారు.

శ్రీ ఓరుగంటి వెంకటకృష్ణయ్య, ప్రొఫెసర్ అంజయ్య, శ్రీ వేలమూరి రామకృష్ణయ్యగారలుకూడ కాశీచెంచు నటనాకౌశలమును ప్రశంసిస్తూ మాట్లాడారు.

### పద్మశ్రీ స్థానం సందేశం

ఈ చిత్రపటావిష్కరణ కార్యక్రమ సందర్భంలో పద్మశ్రీ శ్రీ స్థానంగారు యీ క్రింది సందేశం పంపారు.

"కీ. శే. కాశీచెంచు సుబ్రహ్మణ్యమునకూ నాకూ చిరంకాలం గాఢమైత్రి. సమాజాన్ని గూర్చిగాని, లోకాన్ని గూర్చిగాని, మా నాటకరంగానుభవాలను గూర్చిగాని, మేము మాట్లాడుకుంటుంటే, మా తలపులూ, కలలూ ఒకే మోస్తరుగా వూగి, సాగేవి.

అతను నేను కలసి, ఒకే నాటకరంగంలో కనబడినప్పుడు, మాము ఎదురుచూపు అతనికై, నేనుచూపునాకై, ఎదురై కలసిపోయి ఒక భావజాలం ఏర్పడేది. ఒకరికొకరం అద్దంలోని ప్రతిబింబాలుగా ఆడిపాడేవాళ్ళం, పాడిఆడేవాళ్ళం. ఆ ఆటలో ఒక్కొక్కప్పుడు నేను నటించే పాత్రవదలి అతనిని తిలకించేవాణ్ణి. అతని మబ్బుపెట్టి పోయకం చూపు, సిగ్గులేని నా "సంకాముడి"కి శక్తి సిద్ధపరచేది. అతని గొగ్గిపళ్ళ చిరునవ్వు నా పాత్ర బుగ్గలపై పులిమినట్లుండేది. అతని వసంతకపాత్ర చిత్రణ నా "సత్యభామ"పై హాస్య వసంతాన్ని ఒలికించేది. నటనలో అతడొక శాపరాకున బిందువు. ఔత్సాహికనటులకు ఆప్తబంధువు. నవరస సింధువు. అతని సాధన ఒక ఆరాధన. అతనివేదన, రసజ్ఞులకొక నివేదన. అతనిబోధన భావుకులకు ఒక సంబోధన. బుజావర్తనకతడొక మేలుబంతి. నియమానికి ఆతడొక ఒరవడిరాయి. నిత్యజీవితంలో ఎక్కడికెక్కడే 'హాయి'. అతడు ప్రియజన 'భాయి'. మన కాశీచెంచు."

## ఏ. సి. రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

చేయువలసి వచ్చిందని రాజకీయ వర్గాలనుండి వినిపిస్తున్నది.

కొన్నివర్గాలు యిది నీలం సంజీవరెడ్డి — అల్లూరు సత్యనారాయణరాజు వర్గాల బలపరీక్షయని వ్యాఖ్యానిస్తున్నవి. కాని కొందరు యిందులో వర్గాల ప్రసక్తిలేదని ఖండిస్తున్నారు. ఏది ఎట్లయినా శాసనసభ కాంగ్రెస్ పార్టీలోగాని, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘములోగాని అల్లూరి వర్గానిదే పైచేయి అని యీ ఎన్నికవల్ల రుజువైంది. అయితే తమకు వ్యతిరేకంగా 98 ఓట్లు రావడం అల్లూరి వర్గానికి ఆశ్చర్యాన్ని కల్గించిందనికూడా అంటున్నారు.

ఈ ఎన్నికలో ఓడిన ఫలితంగా సుబ్బారెడ్డిగారు రాజీనామా యిచ్చారనే వదంతి ఒకటి రాజధానిలో వ్యాపించింది. కాని వారి రాజీనామా తనకు అందలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే సుబ్బారెడ్డిగారి పోటీధోరణి స్పష్టమైనదని, వారిమీద చర్యతీసుకొను విషయమై ఆలోచిస్తున్నామని సంజీవయ్యగారు చెప్పారు. ఒక రాజకీయవాది వ్యాఖ్యానించడంలో సుబ్బారెడ్డిగారు రాజీనామా యివ్వడమంటూ వుండదని; అట్లనే దుర్బలులైన సంజీవయ్య చర్యతీసుకోవడం కూడా వుండదని అంటున్నారు. ఆశాలోచితంగా సంభవించిన యీ పరిణామం, అచిరంగా సుఖాంతంగావడం అందరూ కోరదగేవుంటుంది.

కాంగ్రెస్ సంఘంలోని ఎన్నికలలో, మంత్రివర్గ సమష్టిబాధ్యత ముడిబడకుండడం బాగుంటుంది. ఈ ఎన్నికలలోకూడా సభ్యులకు స్వేచ్ఛలేకుండ, పార్టీ ఆదేశాన్ని రుద్దడం, విశ్వాస అవిశ్వాస ప్రకటనలక్రింద పరిగణించడం వుచితంగాదు. అది నిరంకుశంగా వుంటుంది. రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాలలో మంత్రివర్గం సమష్టిబాధ్యతను ముడిపెట్టినందువల్లనే, ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో బహిరంగ తిరుగుబాటు వచ్చి, యీనాటికీ పరిస్థితులు చక్కబడక పరితపిస్తున్నారు. ఆ అనుభవం తర్వాతకూడా, ఆంధ్రలో ఆ పరిస్థితులు కల్గుటకు దారితీయడం శోచనీయం. దీని దుష్పరిణామాలు ముమ్ముందు ఎట్లా వుండగలవో చూడవలసివున్నది.

అసలు ముఖ్యమంత్రి కొందరు అనుచరులతో కూడుపుకానిచేసి పేర్లు ప్రతిపాదించడం అనుచితం. అందులోకూడా ఒక్క గోదావరిజిల్లాలకు మూడు, కర్నూలుకు రెండు స్థానాలు కల్పించడం; శ్రీకాకుళం, విశాఖ, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు అనంతపురాలకు ప్రాతినిధ్యంలేకుండా చేయడం అన్యాయం. ముఖ్యమంత్రి యీ విధంగా ముఠాదృష్టితో వ్యవహరించి; దానిని పార్టీ ఆదేశంగా, మంత్రివర్గ ఆదేశంగా పరిగణించడం అక్రమం. మామూలు పరిస్థితుల్లో అయితే ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వ్యతిరేకంగా అతని మంత్రివర్గంలోని సభ్యుడు వ్యవహరించడం క్రమశిక్షణా విరుద్ధమే అవుతుంది. అలాంటి సభ్యుని రాజీనామాను కోరుటకు ముఖ్యమంత్రికి హక్కుకూడా వుంటుంది. కాని ముఖ్యమంత్రే తానుప్రతిపాదించదగని విషయంలో తలదూర్చి, అనుచితంగా వ్యవహరించి, దానికి ఒకమంత్రివ్యతిరేకంగాచేశాడని ఎట్లాతప్పుబడుతాడో, అతనిరాజీనామాను ఎట్లా ఆశిస్తాడో ఆశ్చర్యం. నైతికంగా అలాంటి హక్కు ముఖ్యమంత్రి కుండదు. ప్రతిరాష్ట్రంలో సంభవిస్తున్న యిలాంటి వివాదాల పరిష్కారానికి అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఒక స్పష్టమైన విధానాన్ని నిర్దేశించడం అవసరం.

ఈ పోటీ వ్యక్తిగతంగా సుబ్బారెడ్డిగారికి మితిమీరిన నష్టాన్ని కల్గిస్తుంది. మంత్రివర్గంలో అల్లూరితో సమవుజ్జీగా బలంకలిగి వున్నాడనే అభిప్రాయం రాష్ట్రప్రజలలో ఏర్పడింది. అలాంటి సదభిప్రాయాన్ని సుబ్బారెడ్డిగారు యీ పోటీతో చెడగొట్టుకున్నారు. ఇన్ని సంవత్సరాల అనుభవం తర్వాత సుబ్బారెడ్డిగారు యింత పొరపడ్డారంటే, తొందరపడ్డారంటే, ఆనాలోచితంగా వ్యవహరించారంటే ఆశ్చర్యం కల్గుతున్నది. సమయంకొరకు కాచుకొనివున్న తన వ్యతిరేకులు తనపై దెబ్బతీయుటకు సుబ్బారెడ్డిగారు తానై అవకాశం కల్పించారు. ఈ పలపో ఎవరిదైనా, దాని చెడుఫలితాలు మాత్రం సుబ్బారెడ్డిగారికి చెందుతవి.

పదిరోజులు కాలేదు సంజీవయ్య, సత్యనారాయణరాజు, నరోత్తమరెడ్డిగారలు, నెల్లూరులో అపూర్వసన్మాన సత్కారాలందుకొని; 'ఆనందానంద కందళిత హృదయారవిందులై' దానికి ప్రతిఫలమా అన్నట్లు, సుబ్బారెడ్డిగారిని యీ విధంగా సత్కరించారు. సుబ్బారెడ్డిగారి వర్గంవారు యిలాంటి ప్రదర్శనలవల్ల, రాష్ట్రనాయకులమధ్య తమ ఆధిక్యతను చాటుకోజూస్తారుగాని, అది తమకే నష్టదాయకంగా పరిణమిస్తున్నది. గతంలో సంజీవరెడ్డిగారికి బ్రహ్మరథంపట్టి వారి అభిమానానికి దూరమైనవారు శ్రీ సుబ్బారెడ్డి. ఇప్పుడు అంతకు రెట్టింపు స్థాయిలో సన్మానాలు జరిపించి, పరాభవానికి గురైనారు. రాజకీయాలలో ఏ విధంగానూ లాభదాయకంగాని యిలాంటి ప్రదర్శనలకు యికముందైనా పూనుకోకుండావుంటే బాగుంటుందేమో!

నాలుగేళ్లుగా సక్రమంగా చెప్పుకొంటుండిన ఏకగ్రీవత నశించింది. 1962 లో అధికారాన్ని హస్తగతం చేసుకొనుటకు కాంగ్రెసులో యిప్పుడే పోరాటం ప్రారంభమైంది. కీన విషఫలితాలవల్ల 1962 లో కాంగ్రెసు పరిస్థితి ఎట్లా వుండబోతుందో చూడవలసివున్నది.

—మా. రా. వ.

## వార్తలు—వ్యాఖ్యలు

(2 వ పేజీ తరువాయి)

చూడివుందని, అతని ప్రవర్తనను విచారించాలని ఫిరోజ్ గాంధీ నాయకత్వాన కొందరు

## 35 వ సారి రక్తదానం

శ్రీ యస్. వి. నరసింహారావుగారు 35వ పర్యాయం గత 27 తేది నెల్లూరు బ్లడ్ బ్యాంకుకు రక్తదానం చేశారు. అభినందనలకు అతీతమైన త్యాగమిది.

అది సరేగాని, ఈ రక్తదాతకు సారసన్మానం జరుపుటకు సంవత్సరక్రితం నెల్లూరు మునిసిపాలిటీ తీర్మానించింది, ఆ తీర్మానం ఏమైనట్లు? మన మండలీయుని త్యాగానికి మురిసిపోయి యితర మునిసిపాలిటీలు సన్మానించుకున్నా, మనం చేయలేకపోవడం విచారకరం.

పార్లమెంటు సభ్యులు పట్టుబట్టుటతో, ఆడిటర్ జనరల్ పదవి, వారి అధికారాలు వివాదాస్పదమైనవి. ఆడిటర్ జనరల్ అనుసరించిన విధానం తప్పు అని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ అంటూ, వారి అధికారాలను నిర్దేశించుటకు ఒక బిల్లుకూడ తేస్తామని చెప్పారు. ఆడిటర్ జనరల్ పదవి చాల బాధ్యతాయుతమైనది. ప్రజలు పన్నుల రూపాన ప్రభుత్వానికి చెల్లించేధనం సక్రమంగా వినియోగమవుతున్నదా లేదా చూడవలసిన కర్తవ్యం వారిది. కాని ఇటీవల శ్రీ చాందా, యీ పదవికి విరమణ చేయబోతూ పోతూ (తాశైలో కాబోలు), రాజకీయాలలో తలదూర్చారు. ఒరిస్సాలో మాట్లాడుతూ అక్కడి రాజకీయ నేతలను దుయ్యబట్టారు. ఇప్పుడు రక్షణశాఖ మంత్రి శ్రీ కృష్ణమీనన్ మీద విరుచుకపడ్డారు. ఇప్పుడు మంత్రులందరి ప్రవర్తనమీదనే దాడిచేశారు. ఒక ప్రాంతంలో ఏవో రాజకీయపార్టీల కార్యకలాపాలు జరిగే సమయానికి సరిగా ఆ ప్రాంతంలో మంత్రులు అధికార పూర్వకమైన పర్యటన కార్యక్రమాలను చేసుకోవడం మంచిదికాదని ఆడిటర్ జనరల్ అంటున్నారు. శ్రీ చాందా స్వతంత్ర భావాలు హర్షించదగినవే. అయినా, వారు రాజకీయాలలో తలదూర్చడం మంచిదికాదు. ఆడిటర్ జనరల్ మధ్య మంత్రుల మధ్య యీ వివాదం పుట్టడం కావడం విచారకరమైన విషయం.

## ఇతర జిల్లాలు

(5 వ పేజీ తరువాయి)

క్రమాలు జరుగుతాయి. ఇందు ఆంధ్రదేశ మండలి మహావిద్వాంసులు, మంత్రాస్థాన పతులు, కవిపండితులు, రాజ్యపాలకులు, మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు కూడ శ్రీశైలం దర్శిస్తారు.

## పంచాంగం

### వాస్తు కర్తరీ

మే నెల 7 తేది మొదలు 28 తేదీవరకు వాస్తుకర్తరి.

### మేనెల తిథులు

| | | | |
|---|---|---|---|
| 7 శని | ఏకాదశి | సా. 4-21 | గం. ని. |
| 8 ఆది | ద్వాదశి | మ. 3-40 | ,, |
| 9 సోమ | త్రయోదశి | మ. 2-30 | ,, |
| 10 మంగళ | చతుర్దశి | మ. 1-00 | ,, |
| 11 బుధ | ○ పూర్ణిమ | ఉ. 11-20 | ,, |
| 12 గురు | బహుళపాడ్యమి | ఉ. 9-2 | ,, |
| 13 శుక్ర | విదియ | ఉ. 7-00 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

రోహిణికార్తె అదునుకు
టి. కె. యమ్. 6
వరివిత్తనములు
* * *
తెల్లకేసరి అరుసునకు తావలసిన మేలు రకము స్వచ్ఛమైన T. K. M. 6 వరివిత్తనములు యీ దిగువ అడ్రసు లలో దొరుకును.
పెళ్ళకూరు సుందరరామరెడ్డి,
బ్రాహ్మణవారిపాలెం, | 204, బృందావనం,
కోవూరు తా॥ | నెల్లూరు.


## బాపట్ల డి॥ ము॥ కోర్టులో
S. C. 583 of 50. E. P. 75 of 60.
ఆచంటి బుచ్చిరాయుడు —వాది.
కంచర్ల వెంకటసుబ్బయ్యకు - తండ్రి పెద పుల్లయ్య, వంగోలు O. M. C. చంద్రపాడు ... —ప్రతివాది.

యీ నెంబరులో వాది నీమీద డిక్రీనిబట్టి అమలుకు దాఖలు చేయగా నీ ఆక్షేపణలకు 2-6-60 తేదీకి వాయిదా వేసినారు. గాన తెలుపడమయినది.

—పి. హనుమంతరావు,
వాది అడ్వకేటు.

## నెల్లూరు డి. ము. కోర్టులో
O. S. No. 15 of 1960.
యల్లంటి లక్ష్మమ్మ —వాది.
షేకు కాశింసాహెబు —ప్రతివాది.

యీ నెంబరు వాది దావా అడుమానం దస్తావేజు తాలూకు బాకీ రాబట్టుకొనుటకు గాను దావాచేయబడి వుంటున్నది. అందు మీద ప్రతివాదికి నోటీసునిమిత్తం 30-5-60 తేదికి వాయిదా వేసివున్నారు. యిందువిషయమై ఆక్షేపణ వున్నయెడల తెలుపుకోనేది.

— కె. సుబ్బరామయ్య,
వాది అడ్వకేటు.

## నెల్లూరు డి. ము. కోర్టులో
O. S 538 of 55. E. P. 331 of 58.
కోవూరు శిరిరామలక్ష్మమ్మ —వాది.
(1) పర్వేపల్లి విశ్వనాథం వగైరాలు —ప్రతివాదులు.

(2) పర్వేపల్లి వెంకటసుబ్రహ్మణ్యంగారికి తెలియచేయడ మేమనగా:- యీ నెంబరున వాది మీమీద పొందియుండు డిక్రీని బట్టి వారంటు అమలు జరుపుచూ మీ తాలూకు యింటిని యీలమును తెచ్చుచూ యీలం వర్తులు నిర్ణయించుటకుగాను 27-5-60 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఇందునుగురించి మీకేమైనా ఆక్షేపణ లున్నయెడల పై కోర్టు వారియెదుట హాజరై తెలుపుకోవలెను.

—కె. వి. రమణారెడ్డి,
వాది అడ్వకేటు.

## నెల్లూరు డి. ము. కోర్టులో
O. P. No. 6 of 1960.
దువ్వూరు శేషమ్మ —పిటీషనరు.
(1) దువ్వూరు శేషురెడ్డి (2) ఆ. రామిరెడ్డి (3) యీశ్వరవాక సుబ్బమ్మ —రెస్పాండెంట్లు.

యీ నెంబరు పిటీషనరు, రెస్పాండెంట్లు అను పై వార్లమీద పాపరు దావా తెచ్చినందున 1-వ రెస్పాండెంటుకు నోటీసునిమిత్తం 7-6-60 తేదీకి వాయిదా వేయబడివున్నది. ఇదను విషయంగురించి ఆక్షేపణలున్న యెడల పై తారీఖునహాజరై ఆక్షేపణలు తెల్పుకొనేది.

—కె. వి. రమణారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

# మదరాసు భూ పరిమితుల బిల్లు
(4 వ పేజీ తరువాయి)

కేయుటకు యీ బిల్లు ప్రయత్నిస్తున్నది. దీని వల్ల భార్యాభర్తలకు తగవులేర్పడడం, కుటుంబంలో ప్రమాదకరమైన అశాంతి కలగడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం, స్త్రీలకు అపచారం. ఒక్కో వితంతువు తన ఆస్తిలో జీవితపర్యంతమే హక్కు కలిగి వుంటుందని యీ బిల్లు నిర్ణయించడం, న్యాయస్థానముల తీర్పులను కాదనడమే కాగలదు.

## ఆఫీసుబిల్డింగు కట్టుటకు టెండరు నోటీసు
*

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ ఆఫీసు కట్టడము పనిచేయుటకు సీలు వేసిన టెండర్లు 11-5-60 తేదిన సాయంత్రం 4 గంటల వరకు తీసుకొని, ఆదేరోజున సాయంత్రం 4-30 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. వివరములు పంచాయితీ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటుమొత్తం రూ. 22200/- లు.
డిపాజిట్టు రూ. 1110/- లు.

—యస్. రామకృష్ణారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీఆఫీసు.

## మార్కాపురం డి. ము. కోర్టులో
S. C. No. 63 of 1960.
బొంతల రామకోటయ్య —వాది.
గొర్రె వెంకటసుబ్బయ్య —ప్రతివాది.

వాది ప్రతివాదిపైన దావాగుర్తు లెక్కను బట్టి చెల్లింపోను రూ. 120-5-6 లకు దావా దాఖలు చేసినాడు. గాన ఆక్షేపణలువున్న వాయిదాలకు 31-5-60 తేది పగలు 10 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలసినది.

—తురగా నాగభూషణరావు.-వాదిఅడ్వకేటు.

## శ్రీకాకుళం డి. ము. కోర్టులో
O. P. No. 6 of 1960.
కంభంపాటి శ్రీకృష్ణమాచారి వగైరా తరఫున Power of attarney holder చలసాని నారాయణాచారి —పిటీషనర్లు.

పై నెంబరులో పిటీషనర్ల తండ్రి లేటు కంభంపాటి రాఘవరావుఆచారికి శ్రీకాకుళం జిల్లాబోర్డు (జిల్లా పరిషత్తు) Teacher's Provident Found నెం. 2659 ద క్రింద రావలసిన రూ. 905-81 న. పై. లున్నూ - Andhra Insurance Co. పాలసీ 34945 నెంబరుక్రింద రావలసిన రూ. 530/- లున్నూ రాబట్టుటకు సక్సెషను సర్టిఫికేటు కోరుతూ పిటీషనర్ల Power of attorney holder పై పిటీషనును దాఖలు చేసియున్నారు. కాబట్టి ఆక్షేపణ లున్నవారు 1-6-60 తేది పగలు 11 గం॥కు పై కోర్టుకుహాజరై తెల్పుకునేది.

—కె. వి. జనార్ధన - పి॥ అడ్వకేటు.


పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రతించండి.
వైద్య విశారద - కవిరాజ్:
కావర్ల వెంకటప్పయ్య,
ఆయుర్వేద స్పెషలిష్టు
కాకర్లవారివీధి – నెల్లూరు


ఎవరికైనా నిర్బంధంగా ఆస్తినుండి తొలగించి, అతనికి మార్కెట్ ధరకంటె చాలాహీనంగా నష్టపరిహారం చెల్లించడం ఏమి న్యాయం? ఈ బిల్లు గ్రామాలలో నిర్వేదాన్ని కలిగిస్తుంది. వర్గపోరాటం రావచ్చు. ఈ కారణంవల్ల అనేక మంది రైతులు నిష్ప్రయోజనంగా కోర్టులకు వెళ్లగలరు. ఈపరిస్థితి నెదుర్కొనటకు గ్రామాలంలో ప్రభుత్వానికి కొన్ని రక్షణలున్నవి. కాని రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడం ప్రభుత్వధర్మం.

భారతదేశంలో ఏడు రాష్ట్రాలలో మరెవరాయి ధర్మాదాయ విద్యాసంస్థలు, ఇలాంటి కాపకాలనుండి మినహాయించబడినవి. వున్నతమైన సాంఘిక పురరోగమనముకు నిర్వర్తిస్తూ వస్తున్న మత, నీతి, ఆధ్యాత్మిక సంస్థలను పరిశోధించే సంస్థలమీద మద్రాసు ప్రభుత్వం ఎందుకింత కినుకవహిస్తుంది?

## ఓమండూరు రామస్వామిరెడ్డి

మాజీ మంత్రిగా, నేటి భూదానోద్యమకుడుగా, కలిగిన అనుభవంవ్యక్తిత్వం ఇప్పటివరకు గావించబడిన వివిధకార్యవాహకుల పరిశీలిస్తే, ప్రతిచట్టము పేదప్రజలకు మేలుచేకూర్చడానికంటే కష్టాలే తెచ్చిపెట్టాయని నా విశ్వాసం. రాజకీయ ప్రచారంకోసం, ఓట్లు సంపాదించుటకు ఏమైనా చెప్పవచ్చుగాని, యీ నినాదాల వల్ల ఆచరణలో జరిగే మేలేమీ లేదు. ఇతర అన్నివృత్తులకంటే వ్యవసాయమే చాలకష్టమైనది. ప్రతిభూమి ఎక్కువగా పండుతుందని చెప్పలేము. ఈ రాష్ట్రంలోని కోటి ఎకరాలలో 15 లక్షల ఎకరాలకుమాత్రమే నమ్మదగిన నీటివసతులున్నాయి. మిగతా అంతా మెట్టభూములు; వాటిలో కాయధాన్యాలే పండుతాయి. వాటి సాగుబడిఖర్చు చాల ఎక్కువ, ఫలితంమాత్రం చాలతక్కువ. పంట భూములకు యిచ్చిన తగ్గింపు అవకాశం, మెట్టభూములకు యివ్వనందుకు విచారంగా వుంది.

ధనికులకు గాని, పేదవారికి గాని మధ్యతరగతి వారికి గాని యీ బిల్లు సంతృప్తి పరచడంలేదు. ప్లానింగ్ కమిషన్ ఆదేశించినంతమాత్రాన యీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం సరికాదు. ఇది ప్రజాస్వామిక నియంతృత్వం అనిపించుకుంటుంది. ఈ బిల్లును చాల ఆలస్యంగా తీసుకురావడాన్నిబట్టి, యీ విషయంలో ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించిందని చెప్పలేను.

మెట్టసేద్యం వర్షాధారంమీద ఆధారపడివుంటుంది. పంటలు పండించడానికి ఆరైతు చాల శ్రమపడవలసివస్తుంది. ఖర్చు కూడ ఎక్కువే. కాని దానిమీద పెట్టిన ఖర్చుకు, శ్రమకు పరిహారంగా వచ్చేఫలితం మాత్రం స్వల్పం. అందువల్ల భూపరిమితులు నిర్ణయించేటప్పుడు యివన్నీ ప్రభుత్వం ఆలోచించాలి. మెట్టభూములకు న్యాయం కలిగించాలి.

డాక్టర్లు, లాయర్లు ఎంతైనా సంపాదించడానికి అవకాశముండగా, వ్యవసాయదారుడుమాత్రమే శిక్షించబడుతున్నాడు. సంఘంలో అసమానతలను తగ్గించేదొక్క మికేనా? గ్రామీణ ఆర్థికవ్యవస్థ విధ్వంసమైపోతుంది. గ్రామాలనుండి పట్టణాలకు ప్రజలు వలసవెళ్లతారు.

మఠాలు దేవాలయాల ఆస్తిమీద పరిమితులు విధించరాదు.

బిల్లు ప్రకటించిన 90 రోజులలోగా భూపాస్వాములు తమ మిగులుభూమిని ప్రభుత్వానికి స్వాధీనంచేయాలన్నారు. కాని యీ మిగులు భూమికి అధికారులు చెల్లించే కాలావధి ఏమైనా తెలియజేయలేదు. అని అనుకుంటున్నాను.

ఈబిల్లు స్త్రీల ఆస్తి హక్కులను హరించివేస్తున్నది. ఈ బిల్లులో అర - హిందూ స్త్రీలకు, వారి ఆస్తులకు ఏ రక్షణలేదు.

# భూటాన్‌లో స్త్రీపురుష సంబంధాలు
(4-వ పేజీ తరువాయి)

మొదటినుండి వుండేవాళ్లు, అనేక నిబంధనలు పెట్టి-దీనిలో సాంప్రదాయమును, సంస్కృతిని, పవిత్రతను కలుగచేసి – వివాహం అనే విధి విహిత బంధమును ఏర్పరచుకొన్నారు మనుష్యులు.

అది అల్లా కట్టుదిట్టంగావుంటే లోకం పోకడ ఎట్లావుంటుందో వూహించనుకూడా వీల్లేకుండా పోదా? ఎందుకంటే ప్రాచీనశాస్త్రాలలో అన్నీ పేర్కొనిన కారణం చెప్పకుండా ఇంత పాటించడం బాగుండదేమో! గతవారం వార్తలలో – మన హిమాలయ రాజ్యాలలో ఒకటైన భూటాన్ ప్రభుత్వం వివాహ విషయమై ఒక చట్టమును ప్రకటించింది. భూటాన్ భూభాగంలో పెద్దదయినా – జనాభా మాత్రం 7 లక్షలు. అందులో అరవజను జాతులు. అక్కడింకా రాజరికం అమల్లోవుంది. దానిని రద్దుచేసి ఎన్నికలతో ప్రభుత్వాన్ని ఏర్పరచమని ఓ అరవజను పార్టీల అల్లరిసాగుతుందికూడాను. వివాహం ఇత్యాది వ్యక్తిగత జీవితంలో ప్రభుత్వ ప్రమేయంలేకుండా ఇంతకాలం సాగిపోయింది.

ఇది సంస్కరణలయుగం కదండీ! వివాహ విషయమై ప్రభుత్వం ఒకచట్టం ప్రకటించింది. దీని నిబంధనలు మాస్తే – ఇంతవరకూ ఆదేశంలో మగవాడు ఎంతమందినైనా, వివాహమాడవచ్చు, వుంచుకోవచ్చును, చేసినా తప్పులేదు. ఆస్తిపైన ఏ పిల్లలకూ హక్కు వుండదు కావున – ఎవరికి ఎవరూ పుట్టినా బాధలేదు గదా? అంతేగాదు ఎవరిని ఎవరు వివాహం చేసుకొన్నా తప్పుగాదు. వరుసలులేవు. ప్రకృతి ప్రకటించిన ఆడ—మగ వివక్షత మాత్రమే భూటాన్ నివాసులు గుర్తించుతారు. కావున ఎవరిని ఎవరైనా వుంచుకోవచ్చు. భారతదేశంలో ద్రౌపది వైవాహిక ఘట్టం మహాపరాధం అయింది. భూటాన్‌లో అట్లాంటి ద్రౌపదులు వేలసంఖ్యలో వుంటారట. నాగరిక ప్రపంచంతో సంబంధాలు ఏర్పరచుకొన్నా భూటాన్ ఇట్టివిషయాలలో ఆక్షేపణలు కలుగచేసుకోకుండా వుండలేకపోయిందేమో! "అన్నదమ్ముల, మేనత్తమేనమామల బిడ్డలమధ్య వివాహాలు జరిగకూడదు. స్త్రీ వ్యభిచారి అయిపోయిందని ఒకటికంటెఎక్కువ రుజావయినా పరవాలేదు. మూడవసారి అదేపని చేసినట్లు రుజువైందా – భర్త మరో పెండ్లి చేసుకోవచ్చు, అంటే బహుభార్యాత్వనిషేధం అంగీకరించలేదు. ఇంతవరకు ఎవరికి ఎవరు వున్నప్పటికీ—అందరికీ చట్టసమ్మతముగా వుండేవిధంగా ప్రభుత్వం సక్రమం చేస్తుంది. ఇకనుండి గౌరవలేకుండా చూడను, వివాహితవిశాలు జరగలు ఎంతమంది గడుపుకొన్నా ఒకరితోనే వుండాలి – పెండ్లి చేసుకొనేవాళ్లు తల్లిదండ్రుల అనుమతిని తీసుకొని చేసుకోవాలి" అని చట్టంలోవుంది. భూటాన్‌లో యిన్నాళ్లూవున్న స్త్రీ పురుష సంబంధంలో క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టడంవలనకలిగే సంతోషమెంత?

—

కథ ★★★

# తొలగిన కారుమేఘాలు

★★★ శ్రీ ఆరణి దశరథరామరెడ్డి

అన్నయ్యా! అన్నయ్యా!! అంటూ ఎనిమిదేళ్ళ ఉమ హుషారుగా చప్పట్లుకొట్టుకూ ఇంట్లోకి పరుగెత్తింది. అప్పుడే భోంచేసి తాపీగా కూర్చున్న కామేశ్వరి ఆతృతతో లేచివచ్చి—"ఏరా, రామచంద్రా! చాల చిక్కిపోయావుగదరా!" అంటూ క్షేమ సమాచారాలు విచారించింది. నిజంగా చంద్రం చిక్కిపోలేదు. కాని కామేశ్వరి కన్నకొడుకుపై వున్న తీపితో మూలే నిజంగానే తనకు అలా అగుపించి అడిగిందో మాత్రమో తెలియదు. ఉమ మారాము వలన తను పట్నంనుంచి తెచ్చిన బంగీలన్నీ తీసాడు. ఆటవస్తువులు వగైరా ఉమకు ఇచ్చాడు. పద్మను పిలిచాడు. పద్మనుంచి జవాబేమీ లేకపోయినా కామేశ్వరే ఇందుకు జవాబిచ్చింది — "ఎందుకురా చంద్రం, అది పుదయము లేసిన కదక ఇంతవరకు ఎత్తలేదు. ఇంకా నిద్దరోతుంది."

ఈ సమాధానం తన సందేహాన్ని సమాధాన పరచకపోగా, ఇంకా తన సందేహాన్ని రెట్టింపుచేసింది. దీనికి కారణంలేకపోలేదు. పద్మ ఇంకా నిద్దరోతుంది అంటే తను నమ్మలేడు. అలాంటి అవసరమేమైనా వచ్చినా, ఆ అవసరాన్ని పద్మ కృతీకరిస్తుంది. ఓ వేళ అలా కృతీకరించేటంతటి వీలు పద్మకు లేకపోయినా, కామేశ్వరిమాత్రము ఆ అవసరాన్ని తీర్చుకునేటంతటి అవకాశాన్ని వ్వదని చంద్రానికి బాగా తెలుసు. పద్మ ఇంకా పడక మీదనుంచి లేవలేదంటే ఏదో బలీయమైన కారణం ఒకటివుండాలి. పద్మకు తెచ్చిన చీర తీసాడు చంద్రం. తీసాడో లేదో కామేశ్వరి వెంటనే దానిని అందుకొని—"ఇలాంటి చీరె మొన్న తెచ్చానురా! ఇంకెందుకు? పక్కింటనుండే రత్నమ్మ కావాలంటున్నది. ఆవిడికిచ్చేస్తాను."

వీళ్ల సంభాషణంతా తలుపుచాటునవుండి వింటున్న పద్మ దుఃఖాన్ని దిగమ్రింగుకుంటున్నది. తాను ఉదయాన్నుంచి పడక మీద నుంచి లేవలేదా? ఎవరు లేవనిది? తెల్లవారే లేచి కాఫీలనుండి వంటలు పూర్తిచేసినా పిన్నిగారు ఇలా అనడం ఏమిటి? తనకా లాంటి చీర వీరు తెచ్చారా? తనమీద ఎందుకింత ద్వేషం? తనతప్పేమిటి? తాను అబలగా ఈ యింట్లో జన్మించడమేనా? ఏమిటో? శబ్ద తరంగాలవలె ఆలోచనలు తలలో లేచి పోయాయి. తనపై ఆదరాభిమానాలుగల అన్నయ్యను ఒకర్నయినా పుట్టించినందుకు భగవంతునికి నమస్కరించికొంది మనస్సులోనే. పద్మ ఇప్పటివరకు పడకమీదవుండడం అసంభవము. కారణమేమిటా అని లేచి ఇంట్లోకివెళ్ళాడు చంద్రం. వెనుతిరిగిపోతున్న పద్మను పిల్చాడు. పద్మ విచారంగానేవుంది.

"ఏం పద్మా! ఒంట్లో బావుండలేదా?"

"బాగానేవుంది అన్నయ్యా!" అంటూ కృత్రిమ నవ్వుతో లోనికెళ్ళింది పద్మ.

• • •

నారాయణరావు భార్య శాంతమ్మ. సంతానము లేకపోయేసరికి, తన పుట్టేకం బయలుకరది శాంతమ్మను ఒప్పించి, రెండవ భార్యగా కామేశ్వరిని చేసుకొన్నాడు. కామేశ్వరి ఆ ఇంటిలో అడుగుపెట్టిన వేళావిశేషమేమిటోగాని పిల్లలు లేని లోటు మాత్రము తీరింది. కామేశ్వరికి చంద్రం అనే కుమారుడు, శాంతమ్మకు పద్మ అనే కుమార్తె షుమారు 7, 8 నెలల తేడాలో కలిగారు. స్త్రీలు కోమల స్వభావులని, శాంతమూర్తులని సహజంగా చెప్తుంటారు. కాని కామేశ్వరి విషయంలో మాత్రము ఇది నిజంకాదు. "కామేశ్వరికి పుట్టుకతో అబ్బిన సుగుణమేమిటి?" అని ఎవరైనా ప్రశ్నిస్తే 'కాఠిన్యం' అని ఆమెను ఎరిగున్న అతి సామాన్యుడుకూడా తెలుపగలడు. సహజంగా ఆమెలో అలా జీర్ణించుకపోయింది.

తన భర్త రెండవ వివాహము చేసుకోవాలనే ఉబలాటం శాంతమ్మముందు వుంచినప్పుడు, శాంతమ్మ వూహించినదంతా తలక్రిందులయింది. తనకు బిడ్డలులేకపోయినా, ఈ యిల్లు బిడ్డలతో కళకళలాడుతూ తన భర్త సంతోషానికి కారకురాలు కావచ్చుకదా అని అనుకుంది. ఈ ఆశ వెనుక దుఃఖము వుందనికూడ తెలుసు. తనహక్కులు పరమవుతాయని, సవతివచ్చిన ఇల్లు ఏలా వుంటుందో వూహించగలశక్తి శాంతమ్మలో లేకపోలేదు. కాని తనలోవుండే ఎక్కువ మంచివలన ఇలాంటిచెరుపు ఎదుర్కోవచ్చునే ఆత్మవిశ్వాసము ఒకటి వున్నందువలననే తన భర్త కోరికను కాదనలేకపోయింది. ఇప్పుడు ప్రత్యక్షానుభవంలో తన వూహలు కారుగాలిలో దూదిపింజలలా ఎగిరిపోయాయి. ఇదివరకు సంతానములేదనే కొరతకంటే ఇప్పుడు సంతానము కల్గిందన్న దుఃఖమే అధికంగా వుండి శాంతమ్మలో ఎన్నో సంవత్సరాలనుండి ఎదురుచూచిన సంతానము కలిగిందన్న సంతోషాన్ని కామేశ్వరి కాఠిన్యత అణచివేసింది. కామేశ్వరి చీదరింపులు, అదుపులకు భర్త కుక్కినపేనులా అణగిమణగి వుండేవాడు. కామేశ్వరి ఆ ఇంటికి సర్వాధికారిణి. సర్వాధికారిణి కావడానికి కారకులైన నారాయణరావు, శాంతమ్మలు సేవకులలా మెలగవలసిన పరిస్థితి ఏర్పడ్డది.

శాంతమ్మ దుఃఖము దిగమ్రింగుకుంటూ మూడు సంవత్సరాలు గడిపింది. జ్వరంతో మంచంపట్టింది. ఈమనోబాధతోనే జ్వరము టైఫాయిడుగామారి తీవ్రరూపందాల్చి ఆమె ప్రాణాన్నే బలికొన్నది. తుది ఘడియలలో కన్నీళ్ళుకార్చుతూ తన భర్తతో పద్మను కాపాడమని రెండేరెండు ముక్కలు చెప్పి శాశ్వతంగా కన్నుమూసింది. కన్నుమూసే ముందు హృదయం విలవిలా తన్నుకొంది. ఇక పద్మజీవితం సముద్రంలో పయనించే చుక్కానిలేనినావ. నారాయణరావులో దుఃఖము పెల్లుబికింది. హృదయము ఆక్రోశించింది. కాని ఏంలాభం—? దుర్బలుడు — అసమర్థుడు.

• • •

"అక్కా, పెళ్ళి అంటే సంతోషంగా వుండాల్సింది, ఇలా దిగాలుగా వుంటున్నావేం అక్కా?"

"పెళ్లిఅంటే సంతోషంగా వుంటారా?"

"అవును అక్కా, మొన్న వాళ్ల సుగుణక్కయ్య పెళ్ళి విదారులోజాలముందునుంచి ఎంతో సంతోషంతో మంచి మంచి చీరలు, నగలు ఎంతచక్కగా వేసుకొంది అనుకొన్నావ్?"

"అందరూ సంతోషంగావుంటారు ఉమా! అయినా నీకెందుకులే ఇవన్నీ"

"పెళ్ళిఅంటే ఏమిటి అక్కయ్యా!"

"పెళ్ళిఅంటే నాలాంటిదానికి ఉరిత్రాడు."

"అంటే—?"

"నీకు తెలియదులే"

"కొత్త కొత్త బట్టలు నగలతో ముస్తాబై, మేళతాళాలతో గమ్మత్తుగ వుండవచ్చు. అలాంటిదానికి ఆనందంగా వుండాల్సింది పోనిచ్చి ఏడ్చుకొంటూంటావు ఎందుకు?"

"నా చిట్టితల్లీ! ఇవన్నీ వున్నా లేకపోయినా దుఃఖాన్ని దిగమ్రింగుకోలేరమ్మా!"

"అలా ఏడ్చేటట్లయిన పెళ్ళిచేసుకోకపోతే ఏం అక్కా."

ఇలాంటి అమాయక పసి హృదయాన్ని తన జవాబులతో సంతృప్తిపరచడం సాధ్యంగాదని పద్మకు తెలుసుకాబట్టి—"పెద్దయితే ఇవన్నీ బాగా తెలుసుకొందువులే" అని చెప్పి సమాధానపరచింది. జడఅల్లడం పూర్తిఅయినది. కాని ఉమ ఆలోచనలు, వూహలు పూర్తి అయినట్టులేదు. వయస్సువచ్చిన కామేశ్వరి కన్న చిన్న వయస్సులో వున్న ఉమ ఎన్నో రెట్లు మేలనుకొంది.

"నీ మెడలో నగలేమీ లేవుగదా అక్కా, రేపు పెళ్ళిఅయితే ఈ దినము ఎన్నినగలు పెట్టుకోవాలి, ఇలా బోసిగా వుంటారా?" అని తన మెళ్ళో లాకెట్టునుతీసి పద్మ మెళ్ళో వేయబోయింది. కాని పద్మ లో ఇలాంటి వాంఛలు అణగారిపోయాయి. ఉమ మారాము చేయసాగింది. ఉమ పంతంపట్టిన వదలదని తెలిసిన పద్మ చివరకు దండను తీసి వేసుకొంది. అటుపోతూవున్న కామేశ్వరి ఈ దృశ్యంచూచి చటుక్కునఆగి రౌద్రాకారంతో ఆడపులిలా వాళ్ళిద్దరిముందు వచ్చివాలింది.

"ఏమేఁ! ముచ్చటగా వేసుకున్న పసిపిల్ల మెడలోవున్న నగలను తీసికొని అలా సింగారించుకోకపోతే రేపు మగనివద్ద కాపురం చేయలేవా? భోగముదానిలా అలంకరించుకొని కులకాలనుకున్నావా?" అంటూ గర్జించింది.

ఇలాంటి గర్జనలకు కఠోరవాక్యాలకు మోదువారిన పద్మ హృదయంలోని ఆత్మగౌరవము లేడిపిల్లలా ఏదో ఒకమూల బెదురుతూ నక్కివుంది. శక్తిలేని ఆత్మగౌరవానికి ప్రతీకాత్మకమైన కన్నీరుకూడ ఆమె కన్నులలో ఇంకిపోయినాయ్. పెదవులు వణుకుతున్నాయ్. ఇంతలో ఉమ—"అమ్మా! అక్కయ్యకు నేనేఇచ్చాను. రేపు పెళ్ళిఅయితే అలా బోసిగావుంటే ఎలా? వాళ్ళ సుగుణక్కయ్య ఎన్ని నగలు వేసుకొందమ్మా" ముద్దుముద్దుగా చెప్తున్నమాటలు కామేశ్వరి చెవులలో ములుకుల్లా గుచ్చుకొన్నాయేమో — "ఓసినో, ఈ దిమ్మతెగులు నీ కెప్పటినుంచి. అక్కయ్యట అక్కయ్య!! దాని మెడలో వుంటే నీకేమి లేకుంటే నీకేమి? అంటూ ఆక్రోశావేశంలో నాలుగుదెబ్బలు తగిలించింది.

"పిన్నీ! పిన్నీ!! కొట్టవాకు పిన్నీ, అదేం

—కొనవ 10 వ పేజీలో

# భూగోళంలోని స్త్రీ పురుష సంబంధాలు


'క్రిటిక్'

"మానవులంతా సమానమే" అనే నినాదం వేదకాలంనుండి— కాదు కాదు— మనిషి భూమిపై కనుపించిన నాటినుండీ— వినిపిస్తూండడం ఎంత సత్యమో— తరతమ వ్యత్యాసములు మానవులలో స్థిరపడిపోయినవి అంతే సత్యమన్న సత్యాన్ని కాదనడం సాహసమే అవుతుంది. మౌలికంగా మానవులంతా ఒకటే— అంటే శారీరక వాంఛలన్నీ సమానమే. మానసిక చాపల్యమూ ఒకటే. కాని అభిరుచులు, అలవాట్లు, అనుభూతులు విభిన్నమై వెల్లివిరియటం వింతగానే ధ్వనించుతుంది. ఎన్నడో గతే— గ్రీక్ వేదాంతి డెవ్ కార్టన్ అన్నట్లు "ప్రకృతిలో కనుపించే వింతలను మించిన వింతయే మనిషి" లేక బ్రిటిష్ రచయిత ఆల్డస్ హక్స్‌లీ నిర్వచించినట్లు "సృష్టిలో ప్రధానమైన సమస్య మానవుడు" కాదనగలమా?

ఏ యుగంలోనయినా శారీరక వాంఛలు ఒకటే. మారిందంతా మానసిక వాంఛలే. కాని మధ్యయుగాల రాజులు, రారాజుల రతికేళి తాన్నివిని, నేటి వైవాహిక, సంభోగ జీవిత వైఖరి సూత్రాలతో పోల్చితే ఎచ్చటిదిగామో ఎచ్చటున్నామో; ఎచ్చటికి చేరనున్నామోకూడా అనూహితంగా కనుపిస్తుంది. ఒక్కొక్క పురుషునికి వందలకొలది స్త్రీల అవసరం ఎందుకో మనవూహల కందదు. సంభోగవాంఛ శారీరక సహజ చర్య. అంగనిర్మాణం వగైరాలుగాని, సృష్టిలో కనుపించే ప్రాణులన్నిటికాధ నివారణకు ఆడ — మగ అనే రెండు జాతులు అన్ని ప్రాణుల్లోనూ సమానంగా వుత్పత్తిగావడం వగైరాలు చూస్తే — అలా సృష్టిరహస్యం వెనుకనున్న పద్ధతి అగమ్యగోచరం.

నాకో మిత్రుడున్నాడు. ఆయన వాదమేమిటంటే, సంభోగ వాంఛలు స్త్రీపురుషులకు సమానమైనా—ప్రకృతి యీవిషయంలో ఆడజీవికి పెట్టినన్ని హద్దులు, మగప్రాణికి పెట్టలేదంటాడు. గర్భం ధరించడం, పిల్లల్ని కనడం వగైరాలు ఆడజీవుల శారీరకచర్యలు కావున, అంతవరకూ వారి వాంఛలకు కొన్ని ఆటంకాలు వున్నాయి. మగప్రాణికి యీవీ లేకపోవడం వలన అతడివాంఛలకు ఆటంకమేదీ? కావున ఒక పురుషుడికి యిద్దరు స్త్రీలు కనీసం వుండడం తప్పుకాదు అంటాడా మిత్రుడు. సంభోగక్రియ శారీరక ఆత్మల సంతృప్తికే గాకుండా, అస్తి హక్కుల విషయంలోనూ, సంతాన సంబంధములతోనూ

—కొనవ 8 వ పేజీలో

# నెర్వోటాల్

నరములబలహీనతకు - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయ బడినది. రొమ్ము నరముల బలహీనతకైనను పోగొట్టి శక్తి నిచ్చుటకు మిక్కిలి ఉపయోగకారి. నిద్రలేమి, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లు చేతులు తిమ్మిరులు, చెవిలో ధ్వని, మతిమరపు, గుండెదడ, మొదలగు వానిని నివారించి, మంచి కాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యింతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5—75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ.

బ్రాంచి: రాజవీధి — నెల్లూరు

స్టాకిస్టులు:- నాగెల్లి మెడికల్ స్టోర్సు



# కుష్టు బొల్లి

సర్వ మేహ పొడలకు

గ్యారంటీ చికిత్స

# రెక్సో

శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)

హెడ్ ఆఫీసు: గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా,

బ్రాంచి: కాపువీధి, నెల్లూరు



# పసిరికలు - కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకులపేట — నెల్లూరు.



సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు



గుండాల

వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు

[illegible]

దిబ్బ[illegible] — నెల్లూరు


# తొలగిన కారుమేఘాలు

(9వ పేజీ తరువాత)

తప్పుచేసింది పిన్నీ, అని నాకిప్పుడే తెలిసింది. పెద్దవారి మాటలు వినకుండా, "చిట్టి పిన్నీ" అంటూ ప్రతిసారి ఎదురాడిన పద్మ ఆలాగే నిలబడిపోయింది.

"నీవు చదువుకున్నదానవు, చిన్నదానవు కాదు. నీకు ఇంత తెలియదా? పిల్లను మాయచేసి వగలు పోతున్నావా?"

"కాదు...అమ్మా...నే...నే...ఇదా వమ్మా...తప్పక్కర్లేదు...వస్తుంటున్నా..." అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది పద్మ. కాని తన తప్పేమిటో ఆ పసిహృదయం తెలుసుకోలేక పోయింది.

"ఇంకా బుద్ధిరాలేదటే, ఇదా వట — ఇదా వు — వృద్ధురాలు దానికి" అంటూ మళ్ళీ రెండు తగిలించింది. తన్ను కూతురి మీద ప్రేమ

లేకకాదు. కాని పిల్లదగ్గర అప్యాయత తనకు చూపలేక పద్మ ఇక భరించలేక పోయింది. కాని ఏదో తెగించి తన హృదయానికి అర్థం చెప్పేది, మాటలు పరిగా చెప్పలేను.

"ఇవన్నీ ఎవరినడిగి నేర్పావు పిన్నీ? నేనే అడిగి తీసుకొన్నాను. నా తప్పేమీ లేదు. అదే చేసింది" అంటూ వుండలేక బరబరా వంటింట్లోకి వెళ్ళింది.

"దానికేం పోయేలా, అంత దయగల దానివి" అంటూ కిన్నెలుగా కామేశ్వరి అంటున్న మాటలు దూరం నించి వింటూ పద్మ నేలలో వున్నది. భారత స్త్రీ పరువం తన్నటో ఒరిగిపోయింది.

అందరికి భోజనాలు పట్టించింది. తను ఆలా గదిలోకి వచ్చింది. మనస్సులో ఒకటే బాధ — బాధ: ఆపూట చావలేకపోతే ఈ బాధ లెట్లు. చనిపోయే ధైర్యం తనలో వున్నట్లయితే ఏనాడో కథ ముగిసేది. కాని మృత్యువంటే ఒక విధమైన భయము. ఒకటి రెండు పర్యాయాలు ప్రయత్నించింది. కాని ధైర్యంలేక ఆ ప్రయత్నం మానుకున్నది. ఈ భయమే తనను ఈ స్థితికి తీసుకొచ్చింది. తనకెట్లా. తన భవిష్యత్ ఏమిటి? పెండ్లి కాదని అందరికి కారణం. ఇట్లా బ్రతుకు గడపవలసివచ్చిన చదువు కొనసాగిస్తూ ఇక్కడ చేస్తూ పట్టణవాసం తెలిసింది. అదృష్టస్థితి వింటున్నకొద్ది హృదయం బరువెక్కింది, మనస్సు స్వాధీనం తప్పింది. తను ఇన్నిరోజులనుంచి ఏ ఆశతో జీవించ గల్గిందో ఆ ఆశాజ్యోతి ఆరిపోయింది. ఇక తన జీవితమంతా అంధకారమయం. ఈ పెళ్ళి అన్నయ్యకు తెలిసినట్లులేదు. తన పెళ్ళి అన్నయ్యమీదు జరిగేటట్లు నోచుకోలేని నిర్భాగ్యురాలు. అదేవిధంగా చదువుకునే స్త్రీలకు ఉంటే విధానం మాని వేస్తానన్న పిన్నితో, ఆలా ఆయితే తాను మానివేస్తానని పోట్లాడే వాడు. అన్నయ్య పట్టుదల వల్ల తను హైస్కూలు చదువు వరకైనా చదవగలిగింది. అంధకార జీవితంలో ఆశాకిరణంగా వెలిగిందే అన్నయ్యకూడా లేకుండా తన పెళ్ళి కాబోతున్నది. ఆలోచనలతో పాటు కన్నీటి ధారలు జలజలా ప్రవహించాయి.

వ్యర్థంగా వుండే విసిలా కాలంలో తన చెల్లెలి పెళ్ళికను పెదనాన్నగారికి వచ్చిన కుభా కుశల త్తెలుసుకున్నారు చుట్టుముట్టుకొన్నాయి. కాని తన ప్రతిరోజు పనిసిపోతే దంటూ ఇంకా పెళ్ళికను ఉన్నట్టున్న చంద్రుడ్ని కారుమేఘాలు కమ్మిగాలేలా కమ్మేశాయి. అయినా ఏంచేయగలదు? దట్టంగా పట్టుకొన్న మేఘరాశిని చీల్చుకొని రాగలదా? అశక్తమైన మధుకరుడు మడిగాలికిరణ ఎదురుచూడటంతప్ప ఏమీ చేయగలదు?

* * *

రూమ్‌కు తాళంవేస్తున్న చంద్రానికి పోస్టుబంట్రోతు కేబిల్ గ్రాం అందించాడు. ఏమిటా? అని ఆశ్చర్యంతో ఆతృతతో వంకతీసుకుని చదివాడు. అందులో — "ఈ దినము సాయంకాలము 4 గంటలకు పద్మ పెండ్లి, పిలుంటే వెంటనే బయలుదేరు" అని ఇంగ్లీషులో వుంది. మరిలా చదువుకున్నాడు. ఏమిటీ ఆకస్మాత్తు నిర్ణయం? ఏదో మోసం వుంది. కేబుల్ లోయిదే ఈ కేబిల్ గ్రాం ఏమిటి? తన కేమీ తెలియకుండా పద్మకు వివాహనిర్ణయం [illegible] ఆలోచించి రామారావు, చంద్రం హృదయాలు [illegible] "ఏంచేయాలి?" అంటూ ఆలోచనా మగ్నుడై వుండాడు చంద్రం. బహుశా కొరుకే, అప్పు

అలసించవలసిన వ్యవధిలేదు. పద్మ జీవితంలో ఒకటేఒక ఆశగావున్న ఈ వివాహనిర్ణయంలో ఇలా మోసం జరుగుతుందని ఊహించనైనా లేదు. ఈ ప్రయత్నంలో పద్మ మనస్సు ఎట్లా వుందో? పోతున్నా? అనుకొని ఆమె జీవితం ఎన్ని బాధలు పడుతున్నదో! ఇలా మనస్సులో ఉద్వేగం కాగా బయలు దేరుతున్న ప్రక్కన ధారిట కట్టలేక బయలుదేరాడు చంద్రం, రామారావు.

జరుగుతున్న పెళ్ళిలో కామేశ్వరి ఆజ్ఞతో పిలిపించబడ్డాయి. వధువుపెళ్ళి పీటమీద కూర్చొనివుంది. వరునిపీట ఖాళీగానే వుంది. నిర్ణయించుకొన్న కట్నం ఇవ్వకుండా రూపాయలు వాయిదావేసింది. వరుని తండ్రి ఎన్నెన్నో విధాల చెప్పినా — అమ్మాయిని తండ్రి టప్పను వెంటనే పంపిస్తానని. ఇప్పుడైనా పుస్తె కట్టనని మగపెళ్ళివారు. పెండ్లి తంతు కోలాహలంగా వుంది.

కామేశ్వరికి పద్మ జీవితాన్ని నాశనం చేయాలని ఆలోచన ఎక్కువ. మరి అందులో ఆనందం కామేశ్వరికి అవ్యక్త కెవ్వరికి తెలియదు. కట్నం ఇస్తే ఇక పద్మ పనున్న అంతగానే లేదు. కట్నం కోసం వాయిదా లలో వుంటే పద్మ జీవితంలో సమస్యలు ఎదురవుతుంటాయి. ఇదే కామేశ్వరి ఆశయం — ఆనందం. కోలాహలంగా వున్న పెండ్లి పందిరంతా చంద్రంరాకతో శాస్త్ర స్తబ్దమయింది.

పెండ్లి పీటలమీద కూర్చొనివున్న వధువు పద్మ ఒక్కసారి ముఖం ఎత్తింది. ముఖం వాడిపోయివుంది. చంపలమీదుగా జారిన కన్నీటిధారలు స్పష్టంగా అవుపిస్తున్నాయి. ఈనాట్టుండి ఆనందరేఖ ముఖంలో మెరిసింది. అపారమైన ఆనందంలో హృదయం పొంగిపోయింది. కాని వెంటనే దుఃఖపువాపం పొంగిపోయింది. దుఃఖం తో నిండిపోయిన హృదయం ఒక ఆత్మీయుణ్ణి చూచిన తరువాత ఆనందం పొంగిపోతుంటే, దుఃఖము అపారమైన రావడం సహజము. కట్నం లేకుండా వాళ్ళు చేసుకోరని తెలిసిన చంద్రం అన్నట్టు అందరిని మెప్పించేయుటకు—కట్నం ప్రస్తుత మిచ్చిలేదు. ఇష్టమున్న చేసుకోండి, లేకున్న మేమేమి చేయగలం? మీవారి మీరు చూచుకోవచ్చు" అని ఎంతో నొమ్ముకుంటూ చెప్పాడు. ఈమాటలు చెప్పేందుకు బాధపడి పోయాడు. "ఇదేమిటి, ఆడపెళ్ళివారు ఇలా చిన్న చూపుచూస్తే, మాకేనా ఆత్మగౌరవం లేదా?" అని మగపెళ్ళివారు వెళ్ళదానికి సిద్ధపడ్డారు.

పర్యావసానం రామారావు తనకు తెలిసిన స్త్రీ గా చేసుకోవాలని తీవ్రకాంక్ష చంద్రానికి. ఈ విషయాన్నే రామారావుతో ఇదివరలో ఒకసారి ప్రస్తావిస్తే "అంతకంటేనా?" అని హృదయానికి హత్తుకొన్నాడు చంద్రాన్ని.

ఈ సారవతో, ధైర్యంతో ఆదేమహోత్సవంలో, అదే పెళ్ళిపీటలమీద రామారావును కూర్చుండబెట్టి సంతోషంతో వివాహం చేయించాడు చంద్రం. పద్మ హృదయం ఆనందంతో తరిపక్వత్నోక్కింది. నవవసిస్తతో కలిసించేయకొంది. దుఃఖాశ్రువులు ఆనందాశ్రువులుగా మారాయి. వధువు కుండాల్సిన అక్షతాలన్నీ ఒక్కొక్కటిగా పద్మ ముఖంలో చేరుకున్నాయి. చంద్రబింబాన్ని ఆవరించియున్న కారుమేఘాలంతా తొలగి కామేశ్వరి ముఖంలో చేరుకున్నాయేమో, కాంతిహీనంతో వెలవెల బోతున్నది కామేశ్వరి ముఖం. అప్పుడు, వెలవెలా పోయేసరికి, ఎదురుకున్న గాలి వీచారిని ఆధారంగావున్న దారినుంచి [illegible]

—

# జయ్ మహారాష్ట్ర! జయ్ గుజరాత్!!

(3-వ పేజీ తరువాయి)

చున్నారు. తమిళులు ఇటీవలనే మన నాయకులగు నీలం సంజీవరెడ్డిగారి మహౌదార్యమువలన ఆంధ్రిలోని దక్షిణప్రాంతములను కబళించినారు. ఈవల కబళించిన ఆహారమును తమిళులు జీర్ణించుకొనగలరా? అని ఆంధ్రులు తమలో తాము రహస్యముగ ప్రశ్నించుకొనుచున్నారు.

మనకు దక్కినది చాలును అను వేదాంతులు మనలో కొందరు గలరు.

ఇప్పటికి కబళించిన ఆహారము చాలదు, కొందరు తమిళులకు. ఇంకను తిరుపతిని కూడ మ్రింగగోరుచున్నారట, తమిళ ధీరులు కొందరు. ఇంకను కొన్ని ఆంధ్రప్రాంతములను మ్రింగవలెనని కోరు ఓపులు లేకపోలేదు. మన ఆంధ్రనాయకులు వేదాంతులు. "ఎక్కడయుంటి నివాసిమట్టుకు ఆనందంగా నుండవచ్చులేదా" యను వేదాంతము మనలో హెచ్చినది. ఇంకనూ హెచ్చుచున్నది. ఈ తవాసములందు మనకు విశ్వాసము హెచ్చుచున్నంత కాలము మన చుట్టుప్రక్కలనుండు బలాఢ్యుల వాదములు కేంద్రమునకు సహేతుకములుగనే కన్పించును, కొంతవరకు.

అలాగుననే మహారాష్ట్రములోని బలాఢ్యులు కొందరు తమకు సంబంధించని కన్నడ ప్రాంతములను లాగుకొన ప్రయత్నించుచున్నారు, ప్రయత్నించుచునే యుందురు. గుజరాతీలు విభజన ప్రయత్నము ఆలస్యముగ ప్రారంభింపబడినను, వారి ప్రయత్నములను మహారాష్ట్రులు అభినందించుచునే గుజరాతు ప్రాంతములను కొన్నింటిని సులభముగా పొందగల్గిరి.

కొందరు ఈ సానుభవులు తమ ఈ తవాస ప్రయత్నములవలన లాభమును గడింపలేక పోయిరి. తమ యొద్యమమువలన ఆంధ్రులు తమ ప్రాంతములోని బరంపురమును పోగొట్టుకొనిరి. తమ ప్రాంతములగు చిత్తూరుజిల్లా భాగమును పోగొట్టుకొనిరి. తిరుపతిని త్వరలోనో నెమ్మదిగనో తమిళుల కప్పగించి సాంఖ్యయోగ సారమును గ్రహించి ఆనందింపగలరు.

అలాగుననే మహారాష్ట్రులు త్వరలో కన్నడవారి బెల్గామును గుజరాతీవారి థానా, ఖాందేషు మండలముల భాగములను పొంది ఆనందించిన, ఆశ్చర్యము కలుగదు.

తమసొమ్ములో తృప్తిపడి ఇంకనూ అగ్రజులై కృషిసల్పుట న్యాయ్యము. అన్యుల సొమ్ము నపహరించుట అన్యాయము కాదను రష్యను, చైనీయులు మన అన్ని రాష్ట్రముల లోనూ వుంటారు.

సా. ఎన్లాయి మిత్రులు ఆంధ్రరాజ్యములో కూడ ఉన్నట్లు తమిళ మద్రాసులోనూ, మహారాష్ట్రములోనూ ఎందరో గలరు. దొంగలను సానుభూతితో చూడగల ఆంధ్రులున్నట్లు, గుజరాతీలునూ గలరు — కాని కొద్దిమందియే వారు. విధి బలీయమను తలంచు మహానుభావులు అన్ని రాజ్యముల లోనూ నుందురు.

తుపాకులతో ఆంధ్రరాజ్య మేర్పడినది. తుపాకులతో గుజరాతు ఏర్పడినది. రాజ్యము లేర్పడినవి కాని ఎల్లలు పరిష్కరింపబడలేదు. మనలో ఐకమత్యము లేనందువలన ఓ ప్రముఖ తమిళులు బలవంతులైనారు. మనము గీతలోని రెండవ, పదునెనిమిదవ అధ్యాయముల సారమును గ్రోలితిమి. పుణ్యమునింకనూ సంపాదించుకొనగలము! మన భాగ్యమునూ, మన నీటిని, మన బట్టలనూ ఇతరులకిచ్చిన లేమి? గుజరాతీలు మన వేదాంతమును సులభముగ గ్రహించిరి, గ్రహించుచుందురు. "కథఅంతా అడ్డం తిరిగింది," కథ్యాకుణ్ణములో చెప్పబడినట్లు.

విభజనవల్ల లాభాలూవుంటవి, నష్టాలూ వుంటవి. ఇట్లుండ హిందీ అభివృద్ధి తృప్తికరంగాలేదని బీహారూ, ఉత్తరప్రదేశ నాయకులంటుంటే ఇంగ్లీషు సరియైన అభివృద్ధికి రాలేదని స్వతంత్రపక్ష స్థాపకులు సి. రాజగోపాలాచార్యులుగారు అతృప్తి పడుచున్నారు!

ఇంగ్లీషు హిందీకన్న సరసమైన, సొంపైన, భాషయని ఒప్పుకొనవచ్చు, ఆంధ్రులమగు మనము. కాని మాతృభాషలకన్న ఇంగ్లీషు భాష వుత్తమమని రష్యనులూ, చైనీయులు వాదింపరు. మన దక్షిణప్రాంతీయులకు లభించినట్లు వేదాంతము మరి యెవరికినీ లభింపలేదు.

ఏ పాతిక సంవత్సరములైననూ, మనలో ఐకమత్యమేర్పడలేదు. ఒక రాజ్యమూ, ఒక భాష అను నినాదములు మనకు దృఢముగ గల్గినగాని మన ఇప్పటి తర్జనభర్జనలు తగ్గవు. ఈ భాషాప్రయుక్త వాదము లెప్పటికైనను తగ్గునని గాంధిమహాత్ముని యభిప్రాయము. జవాహర్లాలు నెహ్రూగారి యభిప్రాయము కూడా. కాని స్వతంత్రపక్ష నాయకు లేమందురో? ప్రభుత్వేతర పక్షములునూ శక్తిని సంపాదింపవలయునుగదా? ప్రతి పక్షమునకు బలముతగ్గినగాని ప్రతిపక్షమునకు శక్తి లభించదనువారు మనలో నెందరో గలరు. అది అక్రమవాదమును కాదు.

నేడు దేశము భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణవాదములతో నున్నది. వారి సిద్ధాంతము కొంతకాలము దేశీయుల నాకర్షించును. "ఇక చాలును ఈ వాదము" అని కేకలు పెట్టగలవారు ఒక పాతిక సంవత్సరాలకైనా తల యెత్తకపోతే మన దేశము దేశముగాగాక చిన్నచిన్న రాజ్యములతో నుండును. దేశమా లేక రాజ్యాలా అను సమస్య ఎప్పటికైనను తలయెత్తకమానదు.

ఇంతలోపుగ గుజరాతుకు డాక్టర్ జీవ్రాజ్ మెహతాగారు నాయకులూ, ముఖ్యమంత్రియైనారు. మహారాష్ట్రమునకు యశ్వంతరావుచావనుగారైనారు. ఇద్దరూ గూడ తమపదవుల నలంకరింపదగిన యోగ్యులు. ఒకరువృద్ధులూ, మరియొకరు 50 సంవత్సరములకు లోబడ్డవారూ. కాని ఇరువురికీ స్వయంకృషియందూ ఆశయందూ అపరిమితమైన నమ్మకముగలదు. జీవ్రాజ్ మెహతాగారిని చూచిన మన ప్రాత టంగుటూరు ప్రకాశంగారు జ్ఞప్తికివత్తురు. చావనుగారు మన నీలం సంజీవరెడ్డిగారివలెనే మేడమెట్లను త్వరత్వరగా నెక్కగలమను సహజమైన విశ్వాసమును సంపాదించుకొనగలవారు. కాని నేటివలెను వారు "మేడమెట్లను ఎక్కకనే మేడపైకి చేరుటెట్లు" అనే పుస్తకాన్ని చదివినట్లు తోచదు. సమ్రతయందునూ వారిరువురకునూ నమ్మకముగలదు. వారి సమర్థతవలెనే వినమ్రతవలననే వారుత్వరలోనే వున్నతస్థితికి రాగల్గిరి. వారివివేకమే ప్రజలయొక్క మనస్సులను ఆకర్షించినది.

గుజరాతులో గుజరాటీభాష, మహారాష్ట్రమున మరాఠీభాష ప్రభుత్వ వర్గముల భాషలుగ నుండునని మెహతాగారూ చావనుగారూ తమతమ పదవులను స్వీకరించుటతోనే ప్రకటించుటయందాశ్చర్యము కన్పించదు. కాని ఆ రాష్ట్రములలో అన్యరాష్ట్రములనుండి వచ్చి నివాసములనేర్పరచుకొనినవారూ విధిలేక నివాసములను ఏర్పరచుకొనవలసి వచ్చినవారూ, మన ఆంధ్రులుసహా, లక్షలకొలది మంది వున్నారు.

గుజరాతులో కొన్ని ఎడారులున్నవి. వానిని సారవంతములుగ చేయుటకు అన్యరాష్ట్రవాసులు తోడ్పడగలరు.

మహారాష్ట్రమున ఎన్నియో నదులుగలవు. ముఖ్యమువైనవి, గోదావరీ కృష్ణలు. ఆ నదులు మన ఆంధ్రదేశమునకు ప్రవేశించి బంగాళాఖాతములో కలయుచున్నవి. ఆ నదుల నీటిని కబళింప సిద్ధులైయున్నారు, మూడవ రాష్ట్రమువారు. అందునూ, త్యాగము చేయుటకు మన నాయకులుకొందరు సంసిద్ధులు. మహారాష్ట్రము తన నీటి వసతులను ప్రజల అవసరములకై చూచుకొని మనకు ఈ రెండునదుల ప్రవాహమును ఉదారబుద్ధితో గాక "అతి" పనికిరాదను భావముతోనే మనకు రానిచ్చినది. మన ఆంధ్రదేశమునకే రాయలసీమయందూ తెలంగాణాయందు నీటికఱవు వున్నది. ఇట్లుండ మనకొక్కలకు అడ్డుపడుచుండిన, మనలను జూచి ఈర్ష్యపడుచున్న, అన్యరాష్ట్ర ప్రజలూ మంత్రులూ మన నీటిని అక్రమముగ పొందగలముగదా యని వారిలోవారు గంతుల వేయుచున్నారు.

ఇట్టి బందిపోటుతనమునందు మరియొక రాష్ట్రము ప్రవీణత చెందగలదని అక్రమమైన లాభములను పొందగల్గునని మొదటి కాటల్ల ఆంధ్రమహాసభ అధ్యక్షత వహించిన బి. యన్. శర్మగారుగాని, దేహమును ఉపవాసము మూలముగ సమర్పించుకొనిన పొట్టి శ్రీరాములుగారు గాని ఊహించియుండరు.

అన్యరాష్ట్రములనుండి వచ్చి నివసించుచున్నవారికి గుజరాతుయొక్క నూతన ముఖ్యమంత్రియూ, మహారాష్ట్రముయొక్క నూతన ముఖ్యమంత్రియు హామీనొసగినారు. ఆ రాష్ట్రములలో మన ఆంధ్రులు సుమారు ఎనిమిది లక్షలమంది కలరు. వారునూ ఆయా ప్రభుత్వములతోటీ, ప్రజలతోటీ, హృదయపూర్వకముగ తోడ్పడవలసి యుండును. గుజరాతులోని ఆంధ్రులు గుజరాతీని, హిందీని బాగుగ నేర్చుకొనవలసి యుండును. మహారాష్ట్రములో నివసించెడి ఆంధ్రులు మరాఠీని, హిందీని గట్టిగా నేర్చుకొనవలసియుండును. మనవారు కొందరు తమిళమహాసీయులవలె హిందీకిగాని, తమతమ నివాస రాజ్యముల భాషలకుగాని విరోధముగ నుండువారు కారు. నూతన గుజరాతు, మహారాష్ట్రము నిర్మితములై నందులకు ఆయా రాష్ట్రములయందలి ప్రజలనూ, మంత్రివర్గములనూ ఆంధ్రరాష్ట్ర ప్రజలు హృదయపూర్వకముగ అభినందించుచున్నారు.

గాంధిమహాత్మునీ, లోకమాన్య తిలకుగారినీ మనము మరువగలమా? డాక్టరు జీవ్రాజ్ మెహతాకు జయ్, యశ్వంతరావు చావనుకూ జయ్.

గుజరాతీ మరాఠీ ఆంధ్రభాషలతో పాటు హిందీభాషయూ అభివృద్ధి చెందునుగాక. ఆంగ్లభాషయొక్క మాధుర్యమునూ సరసత్వమునూ మనము గుర్తించుచుందుముగాక! సంస్కృతభాషను మనము చంపగలమా, అన్యదేశములవారు దాని ప్రాశస్త్యమును గుర్తించుచుండ!

భాషాప్రయుక్త రాష్ట్రములే మన ఆదర్శముగ నేర్పడరాదు. భరతఖండమూ, భరతవర్షమూ మన ఆదర్శముగ నేర్పడవలసి యున్నది. జయ్ హింద్, జయ్ గుజరాత్, జయ్ మహారాష్ట్ర, జయ్ ఆంధ్రప్రదేశ్!

ఎప్పటికైనను "నీ జనపదమేది" అని అన్యదేశస్థులు ప్రశ్నింపగా ముఖ్యముగ మనము అన్యఖండమున నుండునప్పుడు "నేను భారతీయుడననియే మనము చెప్పుకొందుము" గాని "నేను గుజరాతీ," "నేను మహారాష్ట్రుడను", "నేను ఆంధ్రుడనని" ప్రత్యుత్తరమిచ్చు నెవ్వరైనా యుందురా, మనలో?

---

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 121 of 58. E. P. 114 of 59.

(1) దగ్గోలు నరసమ్మ
(2) నిడిగుంట గోవిందమ్మ } —వాదులు.

(1) కటకం రామయ్య (died) (2) ఆ. నరసయ్య (3) ఆ. వెంకటయ్య (4) దారా పోలమ్మ —ప్రతివాదులు.

యీ నెంబరు డిక్రీమొత్తం వగైరాల రాబట్టుకొనగలందులకు గాను ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా సొత్తులను 13-6-60 తేదీ పగలు 11 గంటలకు పై కోర్టువద్ద బహిరంగముగా యేలము వేయబడును.

నె. రి. డి. యిలాకా గూడూరు సబ్ రి. డి. లో చేరిన గూడూరు తా॥ పోటుపాళెం పురస్ తలగానిపాడు గ్రామంలో ప్రతివాదులకు హక్కు అనుభవముగల మాగాణి భూములు - వివరములు:-

| కట్టా: | సర్వే: | విస్తీర్ణం: | మా॥ క్రియా: |
|---|---|---|---|
| 417 | 1285/2 | 1-12 లో | ,, 850/- |
| | సగభాగం | | |
| ,, | 1287/A | 2-13 | ,, 3200/- |
| E89/B | 1296/1 | 0-41 లో | ,, 300/- |
| | సగభాగం | | |

—సి. రామారావు - అడ్వకేటు.

---

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. O. 115 of 59. E. P. 234 of 59.

సిద్దారెడ్డి వెంకటరామకృష్ణారెడ్డి —వాది.

దారా పోలమ్మ —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీమొత్తం వగైరాలు రాబట్టుకొనగలందులకు గాను ప్రతివాది తా॥ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 6-6-60 తేదీ పగలు 11 గంటలకు పై కోర్టువద్ద బహిరంగముగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

నె. రి. డి. గూడూరు సబ్ రి. లో చేరిన గూడూరు తా॥ తూర్పుగూడూరు గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవముగల మాగాణి భూముల వివరం:- నె 1 రు పట్టా నె 270 రు సర్వే నె 1270/D-2 రు విస్తీర్ణం యు 0-80 సెంట్లు, శిస్తు రూ. 4-40 న. పై. మాగాణి భూమి. చెర్వు ఆధారం సుమారు క్రియము రూ. 1200/- లు.

— సి. రామారావు - అడ్వకేటు.

---

## రాజోలు డి॥ ము॥ కోర్టులో

అమలాపురం సబుకోర్టుస్థైలు వారంటు ఇలాకా

O. S. 26 of 48. E. P. 541 of 59.

అక్కింసెట్టి సుబ్బారావు —D. H-(1-వ ప్రతివాది.)


గద్దే తాతారావు వగైరాలు —J. D. S-వాదులు.

యీ నెంబరు డిక్రీతాకీ క్రిందను J. D. S. (వాడ్లు) తా॥ ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 6-6-60 తేదీన వేలం వేయించుచున్నందున పాటుకు నేవలరు యేలము తేదీన పై కోర్టుకు హాజరై పాడుకొనవలెను.

—: స్థిరాస్తి వివరం : —

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తా॥ రాజోలు సబ్ రిజిస్ట్రారుల చేరిన మాకేపల్లి గ్రామం తా॥ పంచాయితీ కల్లం రివిన్యూ సర్వే నె 57 రు పూనా యు 6-78 ట్లు భూమిన్ని ఇందలి నాణ్యఫలవృక్షములుసహా. 10. 11. 55 తేది నాడు రాజోలు సహకార భూమితనఖా బ్యాంకీపేర వ్రాయించి యిచ్చిన తనఖాలకి రహారమి రూ. 3500/- లకు లోబడి వేలం కావలెను. పట్టాకుపాట రూ. 3000/- లు.

— అయ్యగారి నరసింహమూర్తి.
D. H-(1-వ ప్రతివాది) వకీలు.



సుందరమైన సింహపురి నగరానికి ఒక వినూత్నశోభ


## ★★ వాణీమహల్ ★★

పాతపోస్టాఫీసురోడ్డు (కాలేజి ఎదురుగా) – నెల్లూరు (ఫోన్ : 313)

**7–5–60 తేది ఉదయం 10-33 – 10-47 గంటలమధ్య**

****** ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖామాత్యులు ******

## శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం గావింతురు




- సినిమాస్కోపు పెద్దతెర
- సుఖప్రదమైన ఆసనాలు
- ఏర్ కండిషన్డు స్థానములు

మున్నగు ఆధునిక సౌకర్యయుతమైన

యీ థియేటరులో

7–5–60 తేది సాయంకాలం నుండి

దిలీప్‌కుమార్ – వైజయంతిమాల

నటించిన

"పైగాం"

ప్రదర్శనలు ప్రారంభమగును.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thippurajuvari Street, Nellore.